# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా

## The Bombay Andhra Mahasabha & Gymkhana

సంపుటి - 80 సంచిక - 01 మార్చి - 2014


తెలుగు భాషా, సాహితీ, సంస్కృతి, కళల, క్రీడల వార్తా విశేషాల..

# దర్పణం




సభ్యులకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు,
భాషాభిమానులందరికీ

## 'జయ' నామ ఉగాది

శుభాకాంక్షలు



**Sanku Sudhakar**
President



**Yapuram Venkateshwar**
General Secretary

# కొత్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు 2014-15

## ధర్మకర్తలమండలి సభ్యులు



**Manthena Ramesh**
BOT - Member



**Margam Rajpal**
BOT - Member



**Sangam Eknath**
BOT - Member



**Pothu Rajaram**
BOT - Member

## కార్యవర్గ సభ్యులు



**Sanku Sudhakar**
President



**Yapuram Venkateshwar**
General Secretary



**Anumalla Ramesh**
Vice President - Admin.



**Gattu Narsaiah**
Vice President - Cultural



**Nadimetla Yellappa**
Vice President - Lit. & Gym.



**Yeligeti Rajkumar**
Joint Secretary - Admin.



**M. Radha Mohan**
Joint Secretary - Cultural



**Vemula Manohar**
Joint Secretary - Lit. & Gym.



**Rapelli Parameshwar**
Treasurer



**A. V. Nageswar Rao**
PRO



**Dr. Gujjeti Gangadhar**
Committee Member



**Katukam Ganesh**
Committee Member



**Badugu Vishwanath**
Committee Member



**Talla Naresh**
Committee Member



**Rampelli Gyaneshwar**
Committee Member



**Kasturi Hariprasad**
Committee Member



**Sirimalla Srinivas**
Committee Member



**Tatikonda Motiram**
Committee Member



**Shyama Kasireddy**
Co.Opted Member



**Bairam Rammohan**
Co-Opted Member

# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా
# The Bombay Andhra Mahasabha & Gymkhana

10-C, Lakhamshi Napoo Road, Dadar (E), Mumbai - 400014, Tel.: 24144377 / 24144388, Fax : 24119832


# దర్పణం




**సారథ్యం**
సంకు సుధాకర్

**ప్రధాన సంపాదకులు**
యాపురం వెంకటేశ్వర్

**గౌరవ సంపాదకులు**
అనుమల్ల రమేశ్
గట్టు నర్సయ్య
నడిమెట్ల యెల్లప్ప
రాపెల్లి పరమేశ్వర్

**సహ సంపాదకులు**
యెలిగేటి రాజ్‌కుమార్
శ్రీమతి రాధామోహన్
వేముల మనోహర్
ఏ.వి. నాగేశ్వరరావు



**ఈ సంచికలో...**

- జరిగిన కార్యక్రమాలు
- జరుగబోయే కార్యక్రమాలు
- కవితలు, కథలు..
- వింతలు విశేషాలు..
- వ్యాసాలు .. వార్తలు..
- జోక్సు.. కార్టూన్‌లు..

ఇంకా.. మీకు నచ్చేవి.. మీరు మెచ్చేవి...!


## ఒక మాట

**మహాసభ సభ్యులకు, శ్రేయోభిలాషులందరికీ నమస్కారం...!**

ఎన్నో నెలల తర్వాత మహాసభ కార్యవర్గం తరపున మీ అందరితో ఇలా మాట్లాడడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. ముందుగా, మార్చ్ 2 నాడు జరిగిన మహాసభ కార్యవర్గ ఎన్నికల్లో మా అందరినీ ఎంతో సహృదయతతో గెలిపించినందుకు మీ అందరికీ హృదయపూర్వక ధన్యవాదములు.

మునుపెన్నడూ లేని విధంగా ఆంధ్రమహాసభ గత కొంత కాలంగా వివాదాలకు కేంద్రం కావడం వల్ల మీతో పాటు మేమంతా కూడా ఎంతో ఆందోళన చెందాం. ఏదో గ్రహణం పట్టినట్టు ఎంతో ఘనచరిత్ర కలిగిన మహాసభ వ్యక్తిగత కక్షలకు, ఆరోపణ ప్రత్యారోపణలకు, కక్షలు కార్పణ్యాలకు వేదికగా మారి ముంబయి తెలుగువారి ఐక్యతకే భంగం కలిగించే కొన్ని సంఘటనలు చోటు చేసుకున్నాయి. కానీ మహాసభ లాగే మహాసభ సభ్యులు కూడా ఎంతో విచక్షణ కలవారు.

అందుకే ఈ ఎన్నికలలో ఎంతో హుందాగా వ్యవహరించి మళ్ళీ మహాసభను పట్టాలపైకి తెచ్చేందుకు సహకరించారు. వ్యక్తిగత జయాపజయాలు ఎలా వున్నా, ప్రజాస్వామ్యబద్ధంగా ఈ ఎన్నికల్లో పాల్గొని మహాసభను గెలిపించారు. మీకు కృతజ్ఞతలు.

మీరు మా కార్యవర్గం పై ఉంచిన భరోసాను మేము తప్పకుండా నిభాయిస్తామనీ, మహాసభ పూర్వ వైభవాన్ని తిరిగి నెలకొల్పేందుకు మేం శాయశక్తుల ప్రయత్నిస్తామనీ మీకు హామీ ఇస్తున్నాం. తెలుగువారిలో మానసిక ఆనందంతో పాటు విజ్ఞాన వినోదాల్ని పెంచే నాణ్యమైన కార్యక్రమాలు రూపొందిస్తామనీ, తెలుగువారి ఐక్యత కోసం కట్టుబడి ఉంటామనీ, సాహితీ సంస్కృతుల పరిరక్షణలో అనుక్షణం నిమగ్నమవుతామనీ మీకు సవినయంగా మనవి చేసుకుంటున్నాం.

మహాసభలో నెలకొన్న కొన్ని వివాదాలను కూడా సామరస్యంగా, సభాగౌరవానికి మచ్చరాకుండా పరిష్కరించేందుకు తప్పకుండా ప్రయత్నిస్తాం. వ్యక్తిగత కక్షలు, విబేధాలకు తావివ్వకుండా అందరినీ కలుపుకొని, అందరినీ కలుసుకొని ముందుకు సాగాల్సిన చారిత్రాత్మక వాస్తవాన్ని ఏ మాత్రం విస్మరించకుండా ప్రవర్తిస్తాం.

అంతేగాక,

మీ అందరి అభిమానాన్ని చూరగొన్న **'దర్పణం'** పత్రికను మళ్లీ మీకు క్రమం తప్పకుండా అందిస్తాం. మీలో ఉన్న సాహితీ పిపాసకు పెద్దపీట వేసి, ఈ పరాయి గడ్డపై తెలుగు సాహిత్యాన్ని పెంపొందించేందుకు మేం కృషి చేస్తాం.

**గతం గతః** అన్నట్లు నిన్నటి చీకటిని విస్మరించి, నేటి ఉదయాన్ని స్వాగతిస్తూ, రేపటి వెలుగులకు బాటలు వేద్దాం..

**రండి..! మనమంతా కలిసి అడుగులు వేద్దాం.. ఆంధ్రమహాసభ కీర్తికేతనాన్ని విజయవంతంగా ఎగరవేద్దాం..!**

మరొక్కసారి ధన్యవాదములతో..

Sudhakar

**సంకు సుధాకర్**
అధ్యక్షుడు

**యాపురం వెంకటేశ్వర్**
ప్రధాన కార్యదర్శి

# జరిగిన కార్యక్రమాల దర్పణం



తేది 10-03-2014, ఆదివారం, ఉ॥ 11.00 గంటలకు

## "అంతర్జాతీయ మహిళా దినోత్సవం"

**'ఆలయాన వెలిసిన ఆ దేవుని రీతి.. ఇల్లాలే ఈ జగతికి జీవనజ్యోతి'** అంటూ ఆలిని స్తుతించినా, **'అమ్మను మించిన దైవమున్నదా..'** అంటూ మాతృమూర్తిని కొనియాడినా, **'చెల్లీ.. నా బంగారు తల్లీ..'** అంటూ తోబుట్టువును లాలించినా.. మహిళల గొప్పదనాన్ని పూర్తిగా చెప్పడం సాధ్యం కాదు. ఆకాశంలో సగమై, అవని అంతా తానై మగవాడి ఉనికికి, మానవుడి మనుగడకు మూలాధారమైన మహిళలు సర్వదా పూజ్యనీయులే..!

అందుకే ప్రతి సంవత్సరం మార్చి 8 నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. మన భారతీయ సంస్కృతిలో వేదకాలం నుండి మహిళలకు పెద్దపీట వేశారు. మహిళలకు మన సంస్కృతిలో ఉన్నంత గౌరవమర్యాదలు మరే సంస్కృతిలో కనిపించవనడంలో అతిశయోక్తి లేదు.

అందుకే ఆంధ్రమహాసభ మహిళాశాఖ వారు పొన్నూరి భారతలక్ష్మి అధ్యక్షతన, సోమల్ లత కార్యదర్శకత్వంలో మహిళా దినోత్సవ వేడుకల్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సాగిన ఈ వేడుకల్లో వందలాది మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశేషమైన ప్రతిభ కనపరిచిన మహిళామణుల్ని మహాసభ తరఫున ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీతల్లో సర్వగుణ సంపన్నురాలు, పరిపూర్ణ మహిళ ఎన్. వరలక్ష్మిగారు, శ్రీపాద వాణిగారు, లక్ష్మిమోహన్ ఉన్నారు. అంతేగాక క్రీడల్లో తెలుగు వెలుగుల్ని ప్రజ్వలింపచేసిన ఆంధ్రస్కూల్ విద్యార్థిని వైష్ణవిని కూడా సభావేదికపై ఘనంగా సన్మానించారు.

తర్వాత మహిళలంతా వివిధ ఆటల పోటీలు, వంటల పోటీలు నిర్వహించి విజేతలకు కానుకల్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో మహిళాశాఖకు చెందిన కమలకుమారి, అపరాజిత, కరుణ, పి. పద్మ, సంగెవేని విజయ, వై.లత, ఈ.విజయ, దేవీ రావు, ఎన్. భారతి, బి.జ్యోతి లతో పాటు కార్యనిర్వాహక సభ్యురాలు రాధామోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మహాసభ అధ్యక్షులు సంకు సుధాకర్, ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్, ధర్మకర్తల మండలి సభ్యులు మంతెన రమేశ్, కార్యవర్గ సభ్యులు అనుమల్ల రమేశ్ తదితరులు కూడా విచ్చేసి మహిళలకు శుభాకాంక్షలందించారు. కడుపార కమ్మటి భోజనంతో పాటు మనసారా తీయటి అత్మీయతను పంచిన ఈ వేడుకలు చిరకాలం గుర్తుండిపోతాయి.





మహిళాదినోత్సవ సందర్భంగా...



# ఆడదే → ఆధారం



పొన్నూరి భారతలక్ష్మి,
మహిళాశాఖ అధ్యక్షురాలు.

**ఈ రోజు మనం అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నాం. అంటే మహిళలకు ఒక గుర్తింపునిచ్చే వేడుకలన్నమాట. మహిళలకు గుర్తింపు లేనిదెప్పుడూ అని కొందరు ప్రశ్నించవచ్చు. నిజమే..! కానీ పురుషాధిక్యత కలిగిన ఈ సమాజంలో రాన్రానూ మహిళల పట్ల పెరిగిపోతున్న అక్రమాలు, అత్యాచారాలు మహిళ భద్రత పట్ల ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో ఈ మహిళా దినోత్సవానికి ఎంతో ప్రాధాన్యత ఏర్పడుతోంది.**

మహిళలంటే శక్తిస్వరూపులనీ మన వేదాలు ఏనాడో చెప్పాయి. మన దేవతలు కూడా తమ పేర్ల ముందు వారి భార్యల పేర్లనే చేర్చుకొని మహిళల్ని ఎంతో గౌరవించారు. సీతారాములు, రాధాకృష్ణులు, పార్వతీపరమేశ్వరులు ఇలా.. తమ జీవిత భాగస్వాములకు ఎంతో గౌరవాన్నిచ్చి మహిళల పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. అంతేగాక, కలకంఠి కన్నీరొలికిన సిరి ఇంట నుండదనీ మనువు కూడా హెచ్చరించాడు.

ఇతరులెవ్వరైనా బాధలో ఉంటే సాత్వికంగా స్పందించే హృదయంతో పాటు ఆకాశమంత ఆత్మవిశ్వాసం ఒక్క మహిళలకు మాత్రమే ఉంటుంది. మగువ తెగువకు చిరునామా అని కూడా అంటారు. సాధారణ మహిళ కూడా అవసరమైతే అసాధారణ పోరాటపటిమ ప్రదర్శిస్తుంది. సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా, సామాజిక హక్కుల సాధనకు వీరోచితంగా ఉద్యమిస్తూనే ఉంది నేటి మహిళ. అందుకే నేడు మహిళలు అన్ని రంగాలో తమదైన ప్రత్యేక ముద్రతో ముందుకు సాగుతున్నారు, భూగోళం నుండి ఖగోళం వరకు, సంసార సమస్యల్నుండి సైన్సు విజయాల వరకు, రాళ్ళ పని నుండి రాజకీయం వరకు నేటి మహిళలు 'సరిలేరు మాకెవ్వరూ..' అన్నట్లుగా దూసుకుపోతున్నారు.

మరోవైపు చూసినట్లయితే..

మహిళలపై అత్యాచారాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. గర్భంలోనే ఆడపిల్లను అణిచివేస్తున్నారు. రేపులు, హత్యలు నిత్యకృత్యమైపోతున్నాయి. చట్టపరంగా ఎన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నా మహిళలపై అత్యాచారాలు తగ్గడం లేదు. మనిషి పుట్టుకకు ఆధారమైన మహిళల్ని నడిబజారులో నగ్నంగా ఊరేగిస్తున్నారు. నిన్నటి నిర్భయ నుండి నేటి అనూహ్య వరకు ఈ సభ్యసమాజంలో రక్షణ లేకుండా పోతోంది. ఎందుకిలా జరుగుతోంది అని ప్రశ్నించుకుంటే ఇందుకు కారణం కొందరు మగవారిలో పెల్లుబికిన వికృత మనస్తత్వమే అని చెప్పుకోవాలి.

అమ్మలేని మగవాడు ఉండడు. మరి అమ్మలాంటి ఆడదాని పట్ల ఎందుకింత కిరాతకంగా ప్రవర్తిస్తున్నాడు..? మగవాడి నుండి మృగవాడుగా మారుతున్న మగాళ్ళలో మానసిక పరివర్తన రావాలి. మహిళలకు నేటి సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని కల్పించి, వారిపట్ల సభ్యతాసంస్కారాలతో వ్యవహరించినప్పుడే ఈ సమాజంలో మహిళ క్షేమంగా ఉండే అవకాశాలు ఉంటాయి. మగవాడి ఆలోచనల్లో మార్పు రానంత వరకు ఎన్ని చట్టాలు చేసినా ఫలితం అంతగా ఉండదు.


మహిళపట్ల అత్యాచారాలు పెరగడానికి ఎన్నో కారణాలు ఉన్నప్పటికీ నేటి తెలుగు సీరియళ్ళు కూడా ఒక కారణంగా చెప్పుకోవాలి. సీరియళ్ళలో మగువలను అత్యంత నీచంగా, క్రూరంగా చూపిస్తూ కించపరచడం నిందనీయం. ఒక్కో మగాడికి ఇద్దరుముగ్గురు భార్యలున్నట్టు, మగువలు వివాహేతర సంబంధాలు కలిగి ఉన్నట్టు చూపించడం పూర్తిగా ఖండించాల్సిన అంశం. దాంతో పాటు మగువలు కూడా రెచ్చగొట్టే వస్త్రదారణ చేసుకోవడం కూడా కాస్త తగ్గించాలి. అంతేగాక, ఒంటరిగా ఉన్నప్పుడు, ఒంటరిగా ప్రయాణం చేయాల్సి వచ్చినప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించాలి.

గుళ్ళో అమ్మవారిని పూజించే మగవారు బయటి ప్రపంచంలో ఆడవారి పట్ల అవమానకరంగా ప్రవర్తించడం ద్వంధప్రవృత్తి అవుతుందే తప్ప భక్తి ప్రవృత్తులు మాత్రం కానేరవు. 'ఆడదానికి ఆడదే శతృవు..' అనే సామెతను తిరగరాయాలి. అమ్మాయి పుడితే దండగ అనికాకుండా అమ్మాయి పుడితే పండగ అనే వాతావరణాన్ని ఏర్పాటు చేయాలి.

మహిళలకు రక్షణ కలిగించలేని సమాజం ఎన్నటికీ మనుగడ సాగించలేదు. బాల్యవివాహాలు, వరకట్న చావులు, అత్యాచారాలు నశించే విధంగా సమాజంలోని ప్రతిఒక్కరు బాధ్యత వహించాలి. ఏడాదికి ఒక్కసారి కాకుండా ప్రతిరోజూ మహిళా దినోత్సవంగా మారాలి. తల్లిగా, ఆలిగా, చెల్లిగా, కూతురిగా మగవాడి జీవితంలోని ప్రతిపేజీలో తన పాత్రను పోషించే మగువల పట్ల మగవారి దృక్పథంలో మార్పురావాలి.


ఆ చల్లటి రోజు కోసం ఎదిరి చూస్తూ.. అందరికీ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు.

❀❀❀



# గగనమంత తలతో...

సాహితీ దర్పణం



డా॥ కె.శివారెడ్డి

గగనమంత తలతో
ఎవడు తిరుగుతాడు
భూమంత
కాళ్ళున్నవాడు తప్ప

ఆల్చిప్పలంత కళ్ళతో
ఎవడు బతుకుతాడు
కన్నీళ్లని వడకట్టి
ముత్యాలు చేసేవాడుతప్ప

శరీరమంత నౌకతో
ఎవడు యానం చేస్తాడు
ప్రపంచాన్ని సాగరంగా
సంభావించేవాడు తప్ప

మనుషుల పూల హృదయంలో
ఎవడు జొరబడతాడు
తేనెపిట్ట ముక్కులాంటి
చూపున్నవాడు తప్ప

జీవితానికి సృజనకీ
వారథి ఎవడు గడతాడు
అటమటిస్తూ అనుభవాల
కావిళ్ళు మోసేవాడు తప్ప

శిరస్సుని ఖండించి పళ్ళెంలో పెట్టి
సరస్వతికి ఎవడు అప్పగించగలడు
ఎక్కడైనా దేన్నైనా ఎదుర్కోవడానికి సిద్ధమైన
ధీరోదాత్త కవి తప్పు...!

❀❀❀


Advt.
సమస్త తెలుగు ప్రజలకు,
ఆంధ్రమహాసభ సభ్యులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
ఆత్మీయులందరికీ
'జయ' నామ ఉగాది
శుభాకాంక్షలు
ఆంధ్రమహాసభ ఎన్నికల్లో ఎంతో అభిమానంతో
నన్ను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకొన్న ప్రతి
ఒక్కరికీ హృదయపూర్వక
ధన్యవాదములు.
యాపురం వెంకటేశ్వర్
ప్రధాన కార్యదర్శి,
ఆంధ్రమహాసభ.

# ఆంధ్రమహాసభలో ఎన్నికలు

**జరిగిన కార్యక్రమాల దర్పణం**

**తేది 02-03-2014, ఆదివారం, "ఎన్నికలు"**



**ఏ వ్యవస్థ అయినా, ఏ సంస్థ అయినా సక్రమంగా నడవాలంటే ప్రజాస్వామ్యబద్ధంగా ఎంపికైన పాలక వర్గం అనివార్యం. ఎనిమిది దశాబ్దాల ఆంధ్రమహాసభలో కూడా ప్రతి సంవత్సరం ఎన్నికల ద్వారా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం రాజ్యాంగబద్ధంగా జరుగుతోంది. కొన్ని అనివార్య కారణాల వల్ల గత కార్యవర్గం నుండి అధికారాన్ని కైవసం చేసుకున్న ధర్మకర్తల మండలి వారు ప్రజాస్వామ్యాన్ని గౌరవించి మార్చ్ 2 నాడు కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు.**

ఈ ఎన్నికల్లో సభ్యులు మూడు ప్యానెల్స్‌గా మారి తమ అభ్యర్థుల్ని ఎన్నికల బరిలోకి దింపారు. ప్రగతి ప్యానెల్ నుండి సంకు సుధాకర్ అధ్యక్ష అభ్యర్థిగా, బోగా సహదేవ్ ప్రధాన కార్యదర్శి అభ్యర్థిగా, ఏక్‌నాథ్ సంగం, కె.ఎస్.కృష్ణమూర్తి, మార్గం రాజ్‌పాల్, యెల్డి సుదర్శన్ ధర్మకర్తల అభ్యర్థులుగా పోటీలో నిలిచారు. కార్యవర్గ అభ్యర్థులుగా అల్లం నాగేశ్వర్‌రావు, అన్నల్‌దాసుల రామ్‌కుమార్, అనుమల్ల రమేశ్, బడుగు విశ్వనాథ్, డా॥ గుజ్జేటి గంగాధర్, గట్టు నర్సయ్య, కస్తూరి సుధాకర్, కటుకం గణేశ్, నడిమెట్ల యెల్లప్ప, రాంపెల్లి జ్ఞానేశ్వర్, రాపెల్లి పరమేశ్వర్, సైవె రమేశ్, సిరిమల్లె శ్రీనివాస్, తాటికొండ మోతీరాం, వేముల మనోహర్, యెలిగేటి రాజ్‌కుమార్ బరిలో నిలిచారు.

జనచైతన్యప్యానెల్ ద్వారా గజం సుదర్శన్ అధ్యక్ష అభ్యర్థిగా, యాపురం వెంకటేశ్వర్ ప్రధానకార్యదర్శి అభ్యర్థిగా, మంతెన రమేశ్, పోతు రాజారాం, మట్టి జనార్ధన్, శెకెల్లి రాములు ధర్మకర్తల అభ్యర్థులుగా, చిలివేరి గోవర్ధన్, చింతకింది ఆనందం, డా॥ దంతాల పురుషోత్తం, గంజి గోవర్ధన్, గుర్రపు కిషన్, కంటే అశోక్, కస్తూరి హరిప్రసాద్, మహేశ్వరం చంద్రశేకర్, మార్గం మల్లేశం, మేకల రాధామోహన్, రాంపెల్లి నారాయణ, పంతగాని నరేంద్ర, పిట్ల బాలకిషన్, శేర్ల ప్రహ్లాద్, సురుకుట్ల సురేశ్, తాళ్ళ నరేశ్ కార్యవర్గ అభ్యర్థులుగా పోటీ చేశారు.

విజన్‌గ్రూప్ ద్వారా బండి గంగాధర్ అధ్యక్ష పదవికి, యాపురం వెంకటేశ్వర్ ప్రధాన కార్యదర్శిగా, ఆడెపు భద్రాచలం, సిలివేరి రమేశ్‌బాబు, జీబీ రామలింగయ్య, పేర్ల సత్యనారాయణ ధర్మకర్తలుగా, బేతి వెంకటరాజం, సీవీ రెడ్డి, గంజి గోవర్ధన్, గంజి వెంకటేశ్వర్లు, జక్కని రవీంద్ర, కంటే అశోక్, మహేశ్వరం చంద్రశేకర్, మార్గం మల్లేశం, మేకల రాధామోహన్, నక్క మనోహర్, పేర్ల విఠల్, పిట్ల నారాయణ, పొన్న శ్రీనివాసులు, రాంపెల్లి దత్తాద్రి, సామలేటి శ్రీనివాస్, సంజయ్ యెగుర్వార్ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికల్లో పాల్గొన్నారు.

వీరే కాకుండా, సంగోజి లింగం, సాదుల రమేశ్, బిల్ల సూర్యప్రకాశ్ కార్యవర్గ సభ్యులుగా, సోమల్ రాజేశ్వరరావు ధర్మకర్తగా స్వతంత్ర్య అభ్యర్థులుగా పోటీ చేశారు.

దాదాపు వారం రోజుల పాటు ఉధృతంగా ప్రచార కార్యక్రమాలు సాగాయి. వర్లీ నుండి వాషి వరకు, గోవండి నుండి భీవండి వరకు అభ్యర్థులు వ్యక్తిగతంగా, ప్యానెల్‌పరంగా తమ ప్రచార కార్యక్రమాల్ని నిర్వహించారు. ఆధునిక సాంకేతిక రంగాలైన వాట్సప్, మెయిల్స్, ఎస్సెమ్మెస్‌ను ఈ సారి విరివిగా వినియోగించుకున్నారు. ఫోన్లద్వారా ప్రతి అభ్యర్థి ప్రతి సభ్యుడితో సంప్రదించారు. సభ్యులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ముఖ్యంగా వర్లీ, ఖేడ్‌గల్లీ ప్రాంతాల్లో అక్కడక్కడ బ్యానర్లు కూడా వెలిసాయి.

అయితే గత ఎన్నికలతో పోల్చుకుంటే ఈసారి అభ్యర్థులు చాలా హుందాగా, పరస్పర సామరస్యంతో వ్యవహరించారనే చెప్పొచ్చు. గత కొంత కాలంగా ఆంధ్ర మహాసభలో వివాదాలు చెలరేగడం వల్ల అభ్యర్థులు ఎంతో బాధ్యతాయుతంగా ప్రచారాన్ని నిర్వహించుకొని వివాదాలకు తిలోదకాలు ఇచ్చేందుకు ప్రయత్నించినట్లుగా అనిపించింది.

మహాసభ గౌరవమర్యాదల్ని, కీర్తి కిరీటాల్ని పునఃప్రతిష్ఠించే పట్టుదల ప్రతి అభ్యర్థిలో ఉన్నట్టుగా తోచింది. అధికారం కోసం కాకుండా ఒక కర్తవ్యనిర్వహణ దిశగా అభ్యర్థులు తమ ప్రచారాన్ని నిర్వహించుకోవడం ఎంతో ముదావహం.

అనుకున్నట్టుగానే మార్చి రెండో నాడు ఎన్నికలు నిర్వహించారు. ఉదయం సర్వసభ్యసమావేశం జరిగింది. ఇందులో పలు అంశాలపై సభ్యులు చర్చలు జరిపారు. వివాదాంశాలపై ఉద్రిక్తంగా, ఉద్వేగంగా సభ్యులు ప్రసంగించారు. వాతావరణం ఎంత వేడెక్కినా ప్రతి సభ్యుడు ఆంధ్రమహాసభ సంక్షేమం గురించే మాట్లాడడం ఎంతో ఆశాజనకంగా అనిపించింది. ఈ సర్వసభ్యసమావేశానికి ధర్మకర్తల మండలి చైర్మెన్ ఎల్వీరావు అధ్యక్షత వహించారు.



అటు పిమ్మట, సరిగ్గా ఒంటి గంటకు ఎన్నికల నిర్వహణ ఆరంభం అయింది. ఎన్నికల నిర్వహణాధికారిగా వీవీ రెడ్డిగారు ఎంతో సమర్థవంతంగా వ్యవహరించారు. ఎన్నికల సమయంలో ఆంధ్రమహాసభ పరిసరాలు అభ్యర్థుల ప్రచారంతో హోరెత్తిపోయాయి. రంగురంగుల బ్యాడ్జీలు, బ్యానర్లు, పోస్టర్లతో మహాసభ ప్రాంగణం కళకళలాడింది.

అయిదు గంటలకు ఎన్నికలు ముగిసాయి. దాదాపు 8 గంటల ప్రాంతంలో ఎన్నికల ఫలితాలు వెలువడడం ప్రారంభమయ్యాయి. మహాసభ వేదికపై ఏర్పాటు చేసిన అతిపెద్ద స్క్రీన్‌పై ఫలితాలను అప్పటికప్పుడు ప్రదర్శించడం వల్ల అభ్యర్థుల్లో ఉత్కంఠ మొదలయింది.


రాత్రి పదకొండు గంటలకు పూర్తిస్థాయి ఫలితాలు వెలువడ్డాయి. చిత్రంగా ఈసారి సభ్యులు ఏ ప్యానెల్‌కు పరిపూర్ణ మెజారిటీ అందించలేదు. తమ విచక్షణను పాటించి అభ్యర్థుల వ్యక్తిత్వాలకే ఓటు వేసినట్లు తోస్తోంది. ధర్మకర్తలుగా ప్రగతి ప్యానెల్ నుండి ఏక్‌నాథ్ సంగం, మార్గం రాజ్‌పాల్ గార్లను, జనచైతన్యప్యానెల్ నుండి మంతెన రమేశ్, పోతు రాజారాం గార్లను గెలిపించారు. కాగా మంతెన రమేశ్‌కు అత్యధిక ఓట్లు వచ్చి మొదటి స్థానంలో నిలిచారు. అధ్యక్షుడిగా సంకు సుధాకర్‌ను ప్రగతి ప్యానెల్ నుండి, ప్రధాన కార్యదర్శిగా యాపురం వెంకటేశ్వర్‌ను జనచైతన్య ప్యానెల్ నుండి గెలిపించి తప్పని సరిగా ఐకమత్యాన్ని పాటించాలనీ సభ్యులు హుకుం జారీ చేశారు. కార్యవర్గ సభ్యులుగా ప్రగతిప్యానెల్ నుండి గట్టు నర్సయ్య, అనుమల్ల రమేశ్, రాంపెల్లి పరమేశ్వర్, డా॥గుజ్జేటి గంగాధర్, నడిమెట్ల యెల్లప్ప, బడుగు విశ్వనాథ్, కటుకం గణేశ్, వేముల మనోహర్, యెలిగేటి రాజ్‌కుమార్, అల్లం నాగేశ్వర్‌రావు, సిరిమల్లె శ్రీనివాస్, రాంపెల్లి జ్ఞానేశ్వర్, తాటికొండ మోతీరాం గార్లను గెలిపించారు. కాగా ఇందులో గట్టు నర్సయ్య అత్యధిక ఓట్లను పొంది మొదటి స్థానంలో నిలిచారు.

జనచైతన్య ప్యానెల్ నుండి మేకల రాధామోహన్, కస్తూరి హరిప్రసాద్, తాళ్ళ నరేశ్ అనే ముగ్గుర్ని కార్యవర్గ సభ్యులుగా గెలిపించారు. ఫలితాలు వెలువడిన తర్వాత విజేతలంతా ప్యానెల్స్‌ను పాటించకుండా ఎంతో సంతోషంగా అందరూ కలిసిపోవడం చూస్తుంటే మహాసభకు మళ్లీ మంచిరోజులు వస్తాయన్న నమ్మకం సభ్యుల్లో కలిగింది.

ఎన్నికల నిర్వాహణను ఎంతో బాధ్యాతయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించినందుకు వీవీ రెడ్డి, అనుమల్ల సుభాష్, ఓ. సుబ్రహ్మణ్యంగార్లను సభ్యులంతా అభినందించారు.



జయ నామ ఉగాది శుభాకాంక్షలు
ఉగాది శుభాకాంక్షలు
KAILASH R. BOMMAKANTI
Insurance & Finance Consultant
3/23A Koli Chawl, G.K. Marg, Lower Parel, Mumbai - 400 013.
Are you looking for free Insurance & Finance quotes or information of following products?
Contact us for Reliable and Trust worthy services
LIC
Protect your Family from uncertainities
Personal Loan
Mortgage Loan
Housing Loan
Mediclaim
Personal Accident
Fire Insurance
Motor Insurance
Marine & Engineering Insurance
Shop Insurance
Factory Insurance
Mutual Funds & Investments
STAR
9004655562
9664400766
krbommakanti@gmail.com
Advt.

ఉగాది శుభాకాంక్షలు
నూతన కార్యవర్గానికి
అభినందనలు
Advt.
సంగోజి లింగం
జీవిత సభ్యులు - ఆంధ్రమహాసభ
BALAJI
INTERIOR
S. Lingam - 98922 45496
S.N. Chari - 98203 17937
Specialist in :
All kinds of Interior Works
101/22, B.D.D. Chawl, 1st Floor, Worli, Mumbai - 400 018


# అధ్యక్షుడిగా నా సంకల్పం



అపూర్వమైన ఆత్మీయానురాగాలతో నన్ను అధ్యక్షుడిగా, యాపురం వేంకటేశ్వర్‌ను ప్రధాన కార్యదర్శిగా అలాగే కార్యవర్గాన్ని ఎన్నికల్లో గెలిపించి మమ్మల్ని కర్తవ్యోన్ముఖులను గావించిన మహాసభ మహనీయ సభ్యులందరికీ మరొక్కసారి ధన్యవాదములు అర్పిస్తున్నాను.

తేది 14.03.2014 నాడు జరిగిన మా కార్యవర్గ మొదటి సమావేశంలో నేను ఈ కింద ఉదహరించిన కార్యక్రమాలు చేపట్టాలనీ సంకల్పించాను. కార్యవర్గ సభ్యులందరి సహాయ సహకారాలతో వీటిని పూర్తిచేసేందుకు నేను నా వంతుగా తీవ్రంగా కృషిచేస్తాననీ మీకు హామీ ఇస్తున్నాను. మీ ప్రోత్సహం మాకు ఎంతో అమూల్యమైనది.. అది మేం ఆకాంక్షిస్తున్నాం...!

**1**



మన మహాసభ ప్రాంగణంలో పెళ్ళిళ్ళు, శుభకార్యాలు ఎన్నో జరుగుతున్న విషయం మీకు తెలిసిందే.. అందుకు సేవలందించేందుకు అధికారికంగా మయూరి క్యాటరర్స్‌ను నియమించాం. అయితే మన తెలుగువారు, మహాసభ సభ్యులకు చెందిన శుభకార్యములకు మార్కెట్ రేటు కంటే వంద రూపాయలు తక్కువ ధరకు భోజన ప్లేట్‌ను ఇప్పించేందుకు ప్రయత్నిస్తాను. ఈ విషయాన్ని సర్వసభ్యసమావేశం ద్వారా ఆమోదించుకునేందుకు ప్రయత్నిస్తాను.

**2**




ముంబయి లాంటి పరాయి ప్రాంతంలో ఒకవైపు తెలుగు పాఠశాలలు మూతబడడం, ప్రైవేట్ స్కూల్స్ లో ఖర్చులు భరించలేకుండా పెరిగిపోవడంతో, అత్యధిక జనం శ్రామిక వర్గానికి చెందిన నేపథ్యంలో, నిరుపేద విద్యార్థులకు, 90 శాతం మార్కులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు, ఆర్థిక సహాయాన్ని అందించేందుకు మనసా వాచా ప్రయత్నిస్తాను. ఈ విషయంలో కార్యవర్గ సభ్యులు, ధర్మకర్తలు, శ్రేయోభిలాషులందరూ సహకరిస్తారనీ ఆశిస్తున్నాను.

**3**



ముంబయిలో పలు తెలుగు సంస్థలు ఎవరికి వారుగా కార్యక్రమాలు నిర్వహిస్తూ తెలుగు సాహితీ సంస్కృతులతో పాటు భాషావికాసానికి, తెలుగు ఐక్యత కోసం ఎంతో పాటుపడుతున్నాయి. అయితే ఇది సరిపోదు. అన్ని కుల, వర్గ, సాహితీ, సామాజిక సంఘాలన్నీ ఏకత్రాటిపైకి రావాల్సిన అవసరం ఉంది. తమతమ ఐడెంటిటీనీ కొనసాగిస్తూనే అన్ని సంస్థల మధ్య, సంఘాల మధ్య సమన్వయం కుదర్చాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అందుకే ముంబయి, భీవండి పరిసర ప్రాంతాల్లోని తెలుగు సంస్థలన్నింటిని కలుపుతూ ఒక సమన్వయ కమిటీనీ ఏర్పాటు చేసి తెలుగు ఐక్యత, తెలుగు శక్తి, తెలుగు వెలుగుల్ని విశ్వవ్యాప్తం చేసేందుకు యత్నిస్తాను.

**4**




మహాసభలోని గదుల్ని, కార్యాలయాన్ని నేటి ఆధునిక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేలా మరమ్మత్తులు చేపడతాను.

**5**

మహాసభ సభ్యుల ఆదరణ ను చూరగొన్న దర్పణం పత్రికను ఈ నెలతో ప్రారంభించి ప్రతినెలా మీకు తప్పనిసరిగా అందేలా ఏర్పాటు చేస్తాను.

**6**




మహాసభ అడిటోరియంకు చెందిన లీకేజీల్ని వెంటనే అపేందుకు చర్యలు తీసుకుంటాను.

**7** ప్రతినెలా ఒకటో రెండో వినోద కార్యక్రమాల్ని నిర్వహిస్తాం.




**8** దాదాపు వేయి మంది సభ్యులతో ఎప్రిల్‌లో విహార యాత్రను నిర్వహించడం నా మొదటి ప్రాధాన్యత అని మనవి చేసుకుంటున్నాను



**9** స్థానిక భక్త సమాజములను సమన్వయం చేసుకొని ఆధ్యాత్మిక కార్యక్రమాలను రూపొందిస్తాను.



**10** ప్రతినెల సాంస్కృతిక, సాహిత్య అంశాలకు చెందిన కార్యక్రమాలను సభ్యులకు అందిస్తాను.



**మీరు సహకరించండి..! మేమంతా కలిసికట్టుగా సాధిస్తాం..! రండి..! మహాసభను మన స్వాభిమానానికి ప్రతీకగా తీర్చిదిద్దుదాం.!!**

**- సంకు సుధాకర్,**
**అధ్యక్షుడు.**




## గర్ల్‌ఫ్రెండ్!




బిచ్చగాడు: బాబూ..!పదిరూపాయలు దానం చెయ్యండి.. బాబూ.. టీ తాగాలి.
దాత : టీ కి అయిదు రూపాయలేగా..?
బిచ్చగాడు: అవును బాబూ.. కానీ నాకో గర్ల్‌ఫ్రెండ్ ఉంది.
దాత : బిచ్చగాడికి గర్ల్‌ఫ్రెండా..?
బిచ్చగాడు: ఏం చెప్పమంటారు బాబూ.. గర్ల్ ఫ్రెండ్ వచ్చాకే బిచ్చగాడినయ్యాను..
దాత : ఆс.!!!

**తిట్టాడు..**

భార్య : అదేంటండీ.. ఆఫీసు నుండి ఇంత తొందరగా వచ్చారు..?
భర్త : మరేం చేయను..? మా బాస్ కోపంగా 'గో టు హెల్' అని తిట్టాడు..
భార్య : ఆс...!!!

# జ్వలించే అక్షరం

సాహితీ దర్పణం



అలిశెట్టి ప్రభాకర్

**అక్షరం**

కపాలం కంతల్లోంచి
వెలికివచ్చే
క్షుద్ర సాహిత్యపు కీటకమూ
కాదు
సౌందర్యం చర్య రంధ్రాల్లో
తలదూర్చే ఉష్ట్రపక్షీ కాదు

అధునాతనంగా
వధ్యశిలపై వాలిపోయే
నిస్సహాయ శిరస్సూ కాదు
అక్షరం
జ్వలనా జ్వలనంగా ప్రకాశించే
సత్యం
స్వచ్ఛంద స్వప్నాల అంకురం

అక్షరం
కాలం చేతుల్లో ఎదిగి
చరిత్ర భుజస్కంధాలకందివచ్చే
ఆయుధం
ఉద్యమ శిఖరాల మధ్యనించి
సంధించిన
ప్రతిఘటనా కిరణాల
ప్రామాణికంగా
అక్షరం
ప్రచండ సూర్యగోళం...!

వివిధ

దర్పణం

తేది
14, 15 మరియు 16,
మార్చి 2014
"ఆధ్యాత్మిక సభలు"

# ఆధ్యాత్మికతను పెంచే 88వ శ్రీ సనాతన వేదాంత జ్ఞాన సభలు



**దయగల హృదయమే భగవన్నిలయమనే అద్భుతమైన నినాదంతో, పాపభూయిష్టమైపోతున్న ప్రపంచాన్ని ఆధ్యాత్మిక జ్ఞానజ్యోతులతో ప్రక్షాళనం చేయాలనే సత్సంకల్పంతో పరమపూజ్య శ్రీశ్రీశ్రీ మళయాల స్వామివారు 1926లో చిత్తూరు జిల్లాలోని యేర్పేడు మండల కేంద్రంలో శ్రీ వ్యాసాశ్రమాన్ని స్థాపించారు.**

జూన్ 3, 1926లో స్థాపించిన శ్రీ వ్యాసాశ్రమం 115 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఆశ్రమానికి సంబంధించిన భవనాలు 30 ఎకరాల్లో విస్తరించి ఉన్నాయి.

కుల, మత, ప్రాంత, భాషాలకు అతీతంగా శ్రీ శ్రీ శ్రీ మళయాలస్వామి వారు శ్రీ వ్యాసాశ్రమంలో సంస్కృత పాఠశాలలు, అనాథాశ్రమాలు, బ్రహ్మవిద్య పాఠశాలలు, వృద్ధాశ్రమాలు, ఉచిత వైద్యశాలలు, ఆధ్యాత్మిక పుస్తక ప్రచురణలు లాంటివి ఎన్నో ప్రారంభించారు. మానవుల్లో మంచితనాన్ని, మనిషితనాన్ని పెంపొందించి, ఆధ్మాత్మికతను పెంచి, మోక్షం పొందేందుకు సన్మార్గాన్ని ఏర్పాటు చేశారు.



శ్రీ శ్రీ శ్రీ మళయాలస్వామికి నేడు ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది భక్తులు ఏర్పడ్డారు. భూమండలంలో అన్ని ప్రాంతాల్లో మళయాలస్వామి భక్తసమాజాలు పురుడుపోసుకున్నాయి. మానవ జీవితంలోని సంక్లిష్టతల్ని రూపుమాపేందుకు తన వంతుగా కృషి చేస్తున్నాయి.

అదే కోవలో ముంబయిలో 'శ్రీ మళయాలస్వామి భక్త సమాజాం' ను ప్రారంభించారు కొంద మంది భక్తులు. సమాజ స్థాపనానంతరం నుండి నేటి వరకు ఈ భక్తసమాజం ముంబయి పరిసరాల్లో వేదాంత జ్ఞానపరిమళాలు వెదజల్లుతూ, ఆధ్యాత్మికతను పెంచుతోంది.

మరోవైపు శ్రీ వ్యాసాశ్రమం అధ్వర్యంలో దేశవ్యాప్తంగా వేదాంత జ్ఞాన సభలు నిర్వహించసాగారు. ఇప్పటి వరకు 87 వేదాంత జ్ఞానసభలు నిర్వహించారు. 88వ వేదాంత జ్ఞాన సభల్ని ముంబయిలో నిర్వహించాలనీ ముంబయిలోని శ్రీ మళయాలస్వామి భక్త సమాజం సంకల్పించింది.

దానికి గురుకృప తోడు కావడంతో మార్చి 14, 15, 16 తేదీల నాడు మూడు రోజుల పాటు 88వ సనాతన వేదాంత జ్ఞానసభలు వైభవంగా నిర్వహించారు.


ఈ వేదాంత జ్ఞానసభల నిర్వహణకు ఒక ప్రత్యేకమైన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక కమిటీకి శ్రీ సిద్ధివినాయక మందిరం ట్రస్టీ ఏక్‌నాథ్ సంగం కన్వీనర్‌గా నియమితులయ్యారు. ప్రత్యేక కమిటీ అధ్యక్షులుగా పొట్టవత్తిని కృష్ణహరిస్వామి, ప్రధాన కార్యదర్శిగా సహదేవ్ బోగా ఎంపికయ్యారు.

వర్లీలోని జంబూరి మైదానంలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ సభలకు దేశం నలుమూలల నుండి ఎందరో సాధువులు, సంతులు, రుషులు, గురువులు, గురుమాతలు, ప్రవచనకారులు విచ్చేసి తమ దివ్యసందేశాల్ని అందించారు. మొదటిరోజు స్థానిక ఎమ్మెల్యే, మంత్రివర్యులు సచిన్ ఆహిర్ ప్రాతఃకాలమే సద్గురువుల సమక్షంలో సనాతన పతాకాన్ని ఆవిష్కరించి జ్ఞానసభల్ని ప్రారంభించారు. మొదటిరోజు లోక్‌సభ సభ్యులు సంజయ్ పాటిల్, ఏక్‌నాథ్ సంఘం తో పాటు ముంబయిలోని తెలుగు సంస్థల ప్రతినిధులు, కార్యకర్తలు ఎందరో హాజరయ్యారు.

ప్రతిరోజు ఉదయమే పూజా హవనాలతో పాటు, భజన సంకీర్తనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, భగవద్గీత పఠనాలు, వివిధ సద్గురువుల దివ్యోపన్యాసలతో వర్లీ ప్రాంతం మంగళమయం అయింది. వేదాంత పఠనాలతో, శ్లోకాలతో, ప్రవచనాలతో ప్రక్షాళితమైంది. పిల్లల నుండి వృద్ధుల వరకు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేలాది మంది భక్తులు ఈ జ్ఞానసభల్లో పాల్గొని పునీతులయ్యారు.

కాశీనుండి, చెన్నై నుండి, దేశంలోని పలు గురుపీఠాల నుండి ఎందరో మహాత్ములు విచ్చేసి తమ దివ్యోపన్యాసాలతో మానవాళిలో భక్తిప్రవృత్తుల్ని పెంచారు.

శ్రీ వ్యాసాశ్రమ ప్రస్తుత పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ పరమపూజ్య పరిపూర్ణానందగిరి స్వామివారి అధ్వర్యంలో జరిగిన ఈ జ్ఞానసభల్లో కాకినాడకు చెందిన శ్రీ పీఠం అధిపతులు





శ్రీ పరిపూర్ణానంద సరస్వతిస్వామిగారితో పాటు టీటీడి ధర్మప్రచార పరిషద్ మాజీ కార్యదర్శి డా॥ కసిరెడ్డి వెంకటరెడ్డి తదితరులెందరో పాల్గొన్నారు.

మూడు రోజుల పాటు పగలు, రాత్రి మహాప్రసాద వితరణ చేశారు. వేలాది భక్తులు ఎంతో క్రమశిక్షణతో భక్తిప్రవృత్తులతో మహాప్రసాదాన్ని స్వీకరించి ధన్యులయ్యారు. కార్యకర్తలు కూడా చిత్తశుద్ధితో రాత్రింబవళ్లు శ్రమించారు.

చివరి రోజు దాతలను, కార్యకర్తలను, శ్రేయోభిలాషులను వేదికపై ఘనంగా సన్మానించారు. వచ్చే సంవత్సరం 89వ జ్ఞానసభలను నిర్వహించేందుకు అయిదు కేంద్రాల నుండి వినతి పత్రాలు రాగా అందులో కోరుట్లకు అవకాశం కల్పిస్తున్నట్లు స్వామీజీ ప్రకటించారు.

❋❋❋

## ఒక మనవి

ఆంధ్రమహాసభ సభ్యులందరికీ సరికొత్తగా గుర్తింపు కార్డులు ఇవ్వాలని సంకల్పించాం. కావున సభ్యులందరు ఈ క్రింద ఇచ్చిన కూపన్‌లో తమ వివరాలన్నీ స్పష్టంగా ఇంగ్లీష్ భాష లో పెద్ద అక్షరాల్లో పూర్తి చేసి పంపించాలనీ మనవి. వీలైతే ఇదే కూపన్‌ను కట్ చేసి, లేకుంటే ఈ వివరాలన్నీ తెల్లకాగితంపై వివ రంగా రాసి మహాసభ కార్యాలయానికి అందచేయాలనీ మనవి.

పేరు:-------------------------------

పుట్టిన తేది:--------రక్తపు గ్రూపు:------------

చిరునామా:-----------------------------

ఫోన్ / సెల్‌నం:------------------------

మెయిల్:-------------------------------

పీజీ/ ఎల్‌జీ/ ఎల్‌ఎల్ క్రమసంఖ్య-----

**తాజా ఫోటో ఒకటి జతచేయగలరు.**


నూతన కార్యవర్గానికి
అభినందనలు
ఉగాది
శుభాకాంక్షలు
రాంపెల్లి జ్ఞానేశ్వర్
ప్రధాన సలహాదారుడు, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
కార్యవర్గ సభ్యులు - ఆంధ్రమహాసభ
Advt.


తెలుగు బాంధవులందరికి
ఉగాది
శుభాకాంక్షలు
श्री सुवर्ण संघम (रजि.)
శ్రీ సువర్ణ సంఘం (రిజి.)
SHRI SUVARNA SANGHAM (Regd.)
: FOUNDER MEMBERS :
Bingi Vitthal Ramkrishna, Gajengi Ballayya (Master), Gudla Gangaram (Yeranna)
Bingi Sawan President 72087 74731
Samala Dattatray Treasurer 86526 86667
Manchala Shankar General Secretary 93227 81302
Thota Sudarshan Cultural 9004733803
Chatla Raju Vice President
Vanga Gangadhar Joint Secretary
Advt.
ADVISORS : Boga Krishna, Vanga Gangaram, Pinnamchetty Anand

# తెలుగు కళాసమితిలో ఎన్నికలు.

వివిధ

దర్పణం

**తేది 23.02.2014 ఆదివారము**

**"ఎన్నికలు"**

మహారాష్ట్రలో ఆంధ్రమహాసభ తర్వాత అతిపెద్ద రెండవ తెలుగు సంస్థగా పేరుపొందిన వాషి లోని తెలుగు కళా సమితిలో ఎన్నికలు జరిగాయి. పాత భవనం స్థానంలో ఆధునిక హంగులతో సరికొత్త భవన నిర్మాణం ఎజెండాగా సాగిన ఈ ఎన్నికల్లో నారాయణరెడ్డి-కొండారెడ్డి ప్యానెల్ భారీ విజయం సాధించింది. అన్ని పదవులు, మొత్తం కార్యవర్గ సభ్యులు ఈ ప్యానెల్‌నే వరించాయి.

సమీప ప్రత్యర్థి ప్యానెల్ రామలింగయ్య- ప్రవీణ్ ప్యానెల్‌కు చెందిన ఏ ఒక్కరు కూడా గెలుపొందలేదు.


ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎక్కువ శాతం తెలుగు సంస్థల్లో ఎన్నికలు కార్పోరేషన్ స్థాయిలో భారీగా జరుగుతున్నాయి. పదవుల కోసం అభ్యర్థులు విపరీతమైన ఖర్చుని, ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. కుల, ప్రాంత, యాస, భాష అధారంగా ప్రచారాన్ని నిర్వహించడమే కాకుండా సంఘాలను, సంస్థలను, సమూహాలను చీల్చి, విభేదాలు సృష్టించి, పదవుల కోసం కక్కుర్తి పడుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి.

అయితే తెలుగు కళా సమితి ఎన్నికల్లో మాత్రం ఇలాంటి ఆర్భాటాలు ఏవీ కనిపించలేదు. నారాయణరెడ్డి- కొండారెడ్డి ప్యానెల్‌లో అన్ని వర్గాలు, ప్రాంతాలు, సమాజాలు, మతాల అభ్యర్థులకు స్థానం కలిపించి ఆదర్శంగా నిలిస్తే, రామలింగయ్య-ప్రవీణ్ ప్యానెల్ కూడా పూర్తి సంయమనంతో, కేవలం సైద్ధాంతిక విభేదాల అధారంగానే ఎన్నికల బరిలోకి దిగింది. ఎన్నికల రోజు కూడా ఇరువర్గాలు ఎంతో సామరస్యంగా ప్రచారాన్ని నిర్వహించుకోవడమే కాక, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని రూపొందించారు.

నారాయణరెడ్డి-కొండారెడ్డి ప్యానెల్ అభ్యర్థులు పూర్తిగా క్లీన్‌స్వీప్ చేసినప్పటికీ రామలింగయ్య-ప్రవీణ్ ప్యానెల్ సభ్యులు ఎలాంటి ఉద్వేగాలకు లోనుకాకుండా ఎంతో సహజంగా వ్యవహరించడం వారిలోని క్రీడాస్ఫూర్తికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు.

మృదుమధుర స్వభావం కలిగి ఉన్న నారాయణరెడ్డి, యువతకు ఆదర్శంగా నిలుస్తూ ముంబయి తెలుగువారికి నవతరం నాయకుడిగా ఎదుగుతున్న కొండారెడ్డి నాయకత్వంలో తెలుగు కళా సమితి ఖండాంతర ఖ్యాతిని పొందాలనీ శుభాకాంక్షలు అందిస్తున్నాం. వారి బృందానికి కూడా అభినందలను తెలియచేస్తున్నాం.

❋❋❋






వివిధ

దర్పణం

తేది 31.03.2014

“ఉగాది” ప్రత్యేక వ్యాసం


# ‘జయ...’

## సర్వజనులకు జయం కలిగించాలి.



**ఉగాది అనే మాట యుగాది నుండి పుట్టింది. యుగం అనే పదానికి ‘ఉగం’ వికృతి. ఆ ఉగం నుండే ఉగాది పుట్టింది. యుగం అనే సంస్కృత పదానికి కృత, త్రేతా, ద్వాపర, కలియుగాలలో ఏదో ఒక యుగానికి ‘ఆది’ లేక ప్రారంభం అని అర్థం. ప్రస్తుతం చైత్ర శుద్ధ పౌధ్యమి నాడు ఉగాదిని జరుపుకుంటున్నాం.**

శాస్త్రం ప్రకారం సౌరమానం, చంద్రమానం, బార్హస్పత్యమానం అని మూడు మానాలు ఉన్నప్పటికీ వాటిలో సౌరమానం, చంద్రమానం మాత్రమే వ్యవహారంలో ఉన్నాయి. తెలుగువారిది చాంద్రమానం కావడం వల్ల మనం ప్రతి శుభలేఖలో ‘స్వస్తిశ్రీ చాంద్రమానేనా..’ అని రాస్తుంటారు. మనం జరుపుకునే పండుగలు, చేసే శుభకార్యాలు, చెప్పుకునే సంకల్పాలన్నీ చాంద్రమానం ప్రకారమే ఉంటాయి.. ఇందుకు సంక్రాంతి మాత్రమే మినహాయింపు..!!



మనిషి ఆవిర్భావం జరిగి నిప్పును సృష్టించుకున్న తర్వాత, పరిసరాల మార్పులు అతడిలో ఉత్సుకతను కలిగించాయి. క్రమబద్ధంగా, ఖచ్చితంగా ఏర్పడే రాత్రి పగలు, సూర్యుడు, చంద్రుడు, ఋతువుల్లో మార్పులు ఆ తొలి మానవుడిలో ఆసక్తిని కలిగించడమే కాకుండా అతడ్ని పరిశోధన వైపు దారి మళ్ళించాయి.

నిర్విరామంగా, నిరంతరంగా జరుగుతున్న ఈ మార్పులను లెక్కించాలనుకున్నాడు. మేధస్సుకు పదనుపెట్టి ఒక రాత్రి, ఒక పగలును ఒక రోజుగా, చంద్రుని వృద్ధి క్షయములను పక్షంగా, మాసంగా లెక్కించుకున్నాడు. కానీ ఈ అనంతకాలాన్ని కొలిచేందుకు స్వల్పమైన **‘మాసం’** సరిపోదని సంవత్సరాన్ని ఆవిష్కరించాడు.

అప్పటి కాలాన్ని లెక్కించేందుకు చంద్రుడి తరుగు పెరుగుదలలనే ఆధారం చేసుకున్నాడు. పున్నమి నుండి పున్నమికి ఉన్న మధ్యకాలాన్ని లెక్కించి **‘మాసం’** అన్నాడు. **‘మాసః’ అంటే చంద్రుడు** అని అర్థం. మాసపరిమిత కాలం నెల. నెల అంటే కూడా చంద్రుడే.. ఇంగ్లీష్ భాషలోని **మంత్** అనే పదం కూడా చంద్రగతినే సూచిస్తుంది.

**మూన్ + త్ = ముంత్ = మంత్** అయిందని **శ్రీ తిరుమల రామచంద్రగారు** తేల్చి చెప్పారు.

యుగం అనేది ఒక కాల విభాగం. ఒక కొత్త కాలం. దానికి ఆది యుగాది. యకారాది పదాల ఉచ్చారణ తెలుగువారి సాంప్రదాయానికి విరుద్ధం గనక 'యుగాది' కాస్త 'ఉగాది'గా మారింది.


కార్తీక శుద్ధ నవమినాడు కృతయుగం, వైశాఖ శుద్ధ తృతీయనాడు త్రేతాయుగం, మాఘమవాస్యనాడు ద్వాపరం, భాద్రపద బహుళత్రయోదశినాడు కలియుగం ఆరంభం అయ్యాయనీ భవిష్యపురాణం చెబుతోంది.

**'యుగాదు'**ల విషయంలో పరస్పర భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ.

**యుగాదయశ్చ కథ్యంతే తథైతాః సర్వసూరిభిః**
**యా మన్వాద్యా యుగాద్యాశ్చ తిథయ స్తాసు మానవః**
**స్నాత్వాహుత్వా చ దత్వా చ జప్త్వా నంత ఫలం లభేత్‌**

(పండితులు వీటిని యుగాదులంటారు. ఈ యుగాదులలో, మన్వాదులలోనూ స్నానమొనర్చి, హోమం, దానం, జపం చేస్తే మానవుడు అనంతఫలములనందుకుంటాడు)

యుగాన్ని కొలిచేందుకు సంవత్సరాన్ని, సంవత్సరం మొదటి రోజును, **యుగ** ఆదికి ప్రతీకగా **ఉగాదిని** జరుపుకుంటున్నాం. ఈ సంవత్సరాదులు ఎన్నో ఉన్నాయి. **అశ్వయుజ పూర్ణిమ, అమావాస్య, కార్తీక పూర్ణిమ, మార్గశిర పుష్యమాస సంక్రాంతి, మాఘపూర్ణిమ, మాఘ బహుళాష్టమి, వసంత పంచమి, పాల్గుణ పౌర్ణమి, హోళీ పండగ, చైత్రశుద్ధ పాఢ్యమి, వైశాఖ పూర్ణిమ...** ఇవన్నీ సంవత్సరాదులే. ఇందుకు కారణం ఋతువులు, ప్రత్యేక ఋతువులతో ప్రారంభమయ్యే ప్రత్యేక కర్మలు, వెన్నెలలు, వానలు, నక్షత్రాల కదలికలు మొదలగునవి ఎన్నో...




మాఘ ఫాల్గుణ చైత్ర, వైశాఖ మాసములు వసంత ఋతువు. అందుకే వసంత పంచమి మొదలు వైశాఖం వరకు ఉత్సవాలు జరుపుకుంటారు. రామాయణ కాలంలో సంవత్సరాలు వైశాఖంతో మొదలవడం వల్ల, ఇప్పుడు కూడా ఉత్తర భారతీయులు సూర్యమాన సంవత్సరాదిని **'బైసాఖీ'** అనే పేరుతో జరుపుకుంటారు.

క్రీస్తు శకం అయిదవ శతాబ్దానికి చెందిన వరాహమిహిరాచార్యుని నిర్ణయం ప్రకారం మనం చైత్రమాసాన్ని సంవత్సరారంభంగా ఆచరిస్తున్నాం. కానీ ధర్మసింధు, నిర్ణయసింధుగారన్నట్లు, శుద్ధపాఢ్యమి నుండి అమవాస్య ముగిసే కాలాన్నే మనం నెలగా పరిగణించడం వల్ల చైత్ర శుద్ధ పాఢ్యమినే సంవత్సరాదిగా మన్నించే ఆచారమేర్పడింది.

**ఈ పర్వదినాన ఇలా చేయాలి**

ఇల్లంతా శుభ్రపరిచి, ముగ్గులు పెట్టి మామిడాకులు, రకరకాల పువ్వులతో తోరణాలు కట్టాలి. గడపలకు ( గడపలంటూ ఉంటే..) పసుపు కుంకుమలను అద్దాలి. ఆయా దేవతలకు ఇంటిలో సంప్రదాయం ప్రకారం చేసిన పిండి వంటలను, ఉగాది పచ్చడిని నివేదించాలి.

పంచాంగ శ్రవణం వల్ల మంచి ఫలితాలు లభిస్తాయనీ, ఉగాది పంచాంగ శ్రవణం గంగాస్నానఫలంతో సమానమైదనీ పండితుల అభిప్రాయం. పంచాంగ శ్రవణం వల్ల గ్రహదోషాలు తొలుగుతాయన్నది పురణోక్తి అయితే, భవిష్యత్ కార్యాచరణను చేపట్టడానికి కూడా ఇది దొహదపడుతుంది.

ఉగాది లాంటి పర్వదినాలలో మహాలక్ష్మీదేవి నువ్వుల నూనెలోను, గంగాదేవీ జలాలలోనూ అవతరిస్తారనీ ఆర్యోక్తి. అందుకే మామూలు రోజుల్లో బ్యూటీ సోపులతో, షాంపూలతో స్నానం చేసేవారు కూడా ఉగాదినాడు ప్రాతఃకాలానే లేచి అభ్యంగన స్నానం అంటే వంటికి నువ్వుల నూనే, సున్నిపిండి పట్టించి, కుంకుడు రసంతో తలారా స్నానం చేస్తే అన్నిరకాలుగా మంచిది.

ఆ తర్వాత షడ్రసాత్మకమైన ఉగాది పచ్చడిని చేసుకొని ఇంటిల్లిపాది సేవించాలి. వసంత ప్రారంభంలో ప్రకృతి ప్రసాదించిన నూతన పదార్థాలైన కొత్త బెల్లం, పచ్చిమిర పకాయలు, చింతపండు, సైంధవ లవణం, మామిడి పిందెలు, వేపపూత, గసగసాలుతో ఈ పచ్చడిని తయారు చేస్తారు.

షడ్రుచులతో తయారైన ఈ పచ్చడి, సుఖః దుఃఖాల సమ్మిశ్రమమైన మానవుడి సంవత్సర కాలానికి ఉపలక్షణం.

రాబోయే సంవత్సరంలోని అనుభవాలను ఎదుర్కొనే క్రమంగా, ఈ పచ్చడిని ప్రతి ఒక్కరూ సేవిస్తారు. ఆ తర్వాత ప్రత్యేకంగా తయారుచేసుకున్న బూరెల్లాంటి పిండి వంటలతో పాటు పండుగ భోజనాన్ని భుజిస్తారు.

సాయంత్రం గ్రామదేవాలయాల్లో, సభాప్రాంగణాల్లో, రచ్చబండల వద్ద, పంచాంగ శ్రవణాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కవి సమ్మేళనాలు లాంటి వేడుకలు జరుపుకుంటారు. పల్లెటూళ్ళలో ఎడ్లను, ఎడ్ల బండ్లను అందంగా అలంకరించి పరుగుపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందిస్తారు.

నిత్యం పరుగుల పందేరంలో అలసిపోతున్న నేటి మనిషి హాయిగొలిపి, ప్రశాంతతను, మానసికానందాన్నిచ్చే ఇలాంటి పర్వదిన సంబరాన్ని మనస్ఫూర్తిగా అనుభవించలేకపోతున్నాడు. కానీ మహాభారతంలో చెప్పినట్టు...

**చైత్రే మాసి మహాబాహో పుణ్యా యా ప్రతిప త్పరా**
**అస్యాం వై నింబపత్రాణి ప్రాశ్య సంశృణు యా త్తిథిమ్**
**శకవత్సరభూపమంత్రిణాం**
**రసధ్యాస్వరమేఘపతీనామ్**
**శ్రవణాం త్పఠనాచ్చ వై న్నణాం**
**శభతాం యా త్సశుభం సహశ్రియా...**

(మహాబాహో! చైత్యశుద్ధపాధ్యమి పుణ్యమైంది. ఆనాడు వేపాకులు భుజించి, తిథి నక్షత్రాలు, శక, వర్షాధిపతుల గురించి వినాలి. ఇలా చేయడం వల్ల మానవులకు అశుభాలు కూడా శుభాలుగా మారతాయి.) అనేది గ్రహించి, ఈ ఒక్కరోజైనా పండుగ వేడుకల్ని సకుటుంబ సపరివారంగా జరుపుకుంటే వేదనామయ జీవితానికి గొప్ప ఓదార్పు లభిస్తుంది.

ఈ జయనామ ఉగాది పర్వదిన సందర్భంగా ఆంధ్రమహాసభ సభ్యులకు, సమస్త తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. జయనామ ఉగాది మీ దిగ్విజయాలకు శుభమస్తు పలుకుగాక..!!

**– సంగెవేని రవీంద్ర.**




# తెలుగు సంవత్సరముల పేర్లు

ప్రతి ఉగాది పర్వదినం ఏదో ఒక పేరుతో ప్రారంభమవుతుంది. మన తెలుగు సంవత్సరాలు అరవై. వాటన్నింటికి పేర్లున్నాయి. అవి ఏమిటో తెలుసుకుందాం..!

| | |
|---|---|
| **01.** ప్రభవ | **31.** హేవళంబి |
| **02.** విభవ | **32.** విళంబి |
| **03.** శుక్ల | **33.** వికారి |
| **04.** ప్రమోదూత | **34.** శర్వారి |
| **05.** ప్రజోత్పత్తి | **35.** ప్లవ |
| **06.** అంగీరస | **36.** శుభకృత్తు |
| **07.** శ్రీముఖ | **37.** శోభకృత్తు |
| **08.** భావ | **38.** క్రోధి |
| **09.** యువ | **39.** విశ్వావసు |
| **10.** ధాతు | **40.** పరాభవ |
| **11.** ఈశ్వర | **41.** ప్లవంగ |
| **12.** బహుధాన్య | **42.** కీక |
| **13.** ప్రమాది | **43.** సౌమ్య |
| **14.** విక్రమ | **44.** సాధారణ |
| **15.** విషు | **45.** విరోధికృత్తు |
| **16.** చిత్రభాను | **46.** పరీధావి |
| **17.** స్వభాను | **47.** ప్రమాదీచ |
| **18.** తారణ | **48.** ఆనంద |
| **19.** పార్థివ | **49.** రాక్షస |
| **20.** వ్యయ | **50.** నళ |
| **21.** సర్వజిత్తు | **51.** పింగళ |
| **22.** సర్వధారి | **52.** కాళయుక్తి |
| **23.** విరోధి | **53.** సిద్ధార్థి |
| **24.** వికృతి | **54.** రౌద్రి |
| **25.** ఖర | **55.** దుర్మతి |
| **26.** నందన | **56.** దుందుంభి |
| **27.** విజయ | **57.** రుధిరోద్గారి |
| **28.** జయ | **58.** రక్తాక్షి |
| **29.** మన్మథ | **59.** క్రోధన |
| **30.** దుర్ముఖి | **60.** అక్షయ. |


నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు
Advt.
తాటికొండ మోతీరాం
కార్యవర్గ సభ్యులు , ఆంధ్రమహాసభ



నూతన కార్యవర్గానికి
అభినందనలు
Advt.
Happy Ugadi
వాసాల కిషన్
అధ్యక్షులు, రాధాకృష్ణ మెమోరియల్ ట్రస్ట్

# వివాహవేదిక

## జరగబోయే కార్యక్రమాల

దర్పణం

తేది
23-03-2014
ఆదివారం,
మ॥ 3.00 గంటలకు
"వివాహ వేదిక"



'ఇల్లు కట్టి చూడు.. పెళ్ళి చేసి చూడు..' అన్నారు పెద్దలు. ఇళ్ళ సంగతి ఎలా వున్నా ముంబయి నగరంలో మన తెలుగువారికి పెళ్ళి సంబంధాలు కుదరడం గగనకుసుమం అవుతోంది. అందుకే మహిళా శాఖ అధ్వర్యంలో పైన ఉదహరించిన తేది, సమయానికి మహాసభ ప్రాంగణంలో 'వివాహవేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

యుక్త వయస్సు వచ్చిన పిల్లలున్న తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ అవకాశాన్ని సదవకాశంగా మార్చుకోవాలనీ మనవి చేస్తున్నాం. ఈ కార్యక్రమం మహాసభ మహిళా శాఖ అధ్యక్షురాలు పి.భారతలక్ష్మి, కార్యదర్శి సోమల్ లత అధ్వర్యంలో జరుగుతుంది. వివరాలకు వారిని సంప్రదించాలని కోరుతున్నాం.

---

## జరగబోయే కార్యక్రమాల


దర్పణం

తేది
27, 28 మరియు 29
మార్చి 2014,
మహిళాశాఖ అధ్వర్యంలో
"ఆటల పోటీలు"




### మహిళాశాఖ అధ్వర్యంలో

# ఆటలపోటీలు.



మహిళలంటే కేవలం వంటింటి కుందేళ్ళు అనే పాతచింతకాయ పచ్చడి సిద్ధాంతాలు ఎన్నడో నేలరాలిపోయాయి. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారు. అయినా ఇంకా వారికి అక్కడక్కడ కొన్ని అడ్డంకులు లేకపోలేదు. ముఖ్యంగా గృహిణులు సంసారబాధ్యతల్లో పడి తమ ఆరోగ్యాన్ని, తమకు దక్కాల్సిన వినోదాన్ని పోగొట్టుకుంటున్నారు. అందులో ముఖ్యమైనవి ఆటలు.

అందుకే ఆంధ్రమహాసభ అధ్యక్షురాలు పి.భారతలక్ష్మి, కార్యదర్శి సోమల్ లత అధ్వర్యంలో మహిళకోసమే ప్రత్యేకంగా మూడు రోజుల పాటు ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ ఆటల పోటీలలో మహిళలందరూ పాల్గొనవచ్చు.వివరాలు ఇలా వున్నాయి.



**తేది: 27.03.2014 గురువారం** – **రమ్మీ**

**తేది: 28.03.2014 శుక్రవారం** – **అడ్డాట**

**తేది: 29.03.2014 శనివారం** – **క్యారమ్, బ్యాడ్‌మింటన్, బాస్కెట్ బాల్ మున్నగు ఆటలు నిర్వహిస్తారు.**



ఈ ఆటల పోటీల్లో పాల్గొనదలచిన మహిళలు ముందుగా మహిళాశాఖ అధ్యక్షురాలు పి.భారతలక్ష్మి – 0932036339 మరియు కార్యదర్శి సోమల్ లత – 093227 06123లకు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరుతున్నారు.

---

# ఉగాది సంబరాలు... కవి సమ్మేళనం

**జరగబోయే కార్యక్రమాల**

**దర్పణం**

**తేది**
**31-03-2014**
**సోమవారం,**
**సా॥ 5.00 గంటలకు**
**"ఉగాది సంబరాలు మరియు కవి సమ్మేళనం"**




యుగానికే ఆది అయిన ఉగాది పర్వదినోత్సవాలు ఆంధ్రమహాసభ ప్రాంగణంలో జరుగనున్నాయి. సాయంత్రం 5 గం॥ నుండి జరుగబోయే ఈ కార్యక్రమాల్లో ముందుగా పంచాంగ శ్రవణం ఉంటుంది. ఉగాది నాడు పంచాంగ ఫలాలను వినడం శ్రేయోదాయకమే గాక శుభకరం కూడా..

సంవత్సరానికి అధిపతులైన రాజు, మంత్రి, సేనాధిపతి తదితర నవనాయకుల గ్రహఫలితాలను శాస్త్రోక్తంగా వినడం వల్ల గ్రహదోషాలు తొలగుతాయనీ పురాణోక్తి. పంచాంగ ఫలాలను శ్రద్ధగా వినేవారికి ఆరోగ్యాన్ని, యశస్సును, ఆయుష్షునూ వృద్ధి చేసి, సంపదతో కూడిన అనేక శుభఫలాలు కలుగుతాయంటారు.



అట్లాగే జీవితంలోని చేదు తీపుల కలయికకు ప్రతీకగా తయారు చేసిన షడ్రుచుల ఉగాది పచ్చడిని సభికులందరికీ అందిస్తారు. వేదిక కార్యక్రమాల్లో సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు స్థానిక కవిసమ్మేళనం నిర్వహిస్తారు. ఈ కవిసమ్మేళనానికి ప్రముఖ సాహితీవేత్త, విమర్శకులు, కవి, రచయిత నాళేశ్వరం శంకరం ముఖ్యఅతిథిగా విచ్చేయనున్నారు.

మహాసభ జీవిత సభ్యులు, తెలుగు భాషాభిమానులు, శ్రేయోభిలాషులంతా ఈ ఉగాది వేడుకల్లో పాల్గొని పచ్చడిని స్వీకరించి, సాహితీ సంస్కృతుల కార్యక్రమాన్ని వీక్షించి, కవిసమ్మేళనంలో పాల్గొని విజయవంతం చేయాలనీ మనసారా కోరుకుంటున్నాం.

# ఆంధ్రమహాసభ సభ్యులందరికీ ఒక సూచన

ఆంధ్రమహాసభను ప్రగతి పథంలో పరుగెత్తించేందుకు మేమూ. మాతో పాటు మీరంతా కూడా కంకణం కట్టుకోవాల్సిన తరుణం ఇది. మహాసభ కీర్తి కిరీటంలో మరెన్నో మణులను, మాణిక్యాలను పొదగాల్సిన సందర్భం ఇది. కార్యవర్గం తన వంతు కర్తవ్యాన్ని పూర్తి స్థాయిలో తప్పకుండా నిర్వహిస్తుందనీ మీకు విన్నవిస్తూ.. ఒక కార్యవర్గమే కాకుండా మరెందరో అనుభవజ్ఞులు, మేధావులు, ఉన్నతోద్యోగులు, సాంకేతిక నిపుణులు, సాహితీవేత్తలతో కూడన కొన్ని సబ్‌కమిటీలను కూడా అతిత్వరలో ఏర్పాటు చేసి వీరందరి సేవల్ని వినియోగించుకోవాలనీ సంకల్పించాం.

మహాసభకు సేవలందించాలంటే పదవులే ఉండాలనే అభిప్రాయాన్ని మార్చి, మహాసభ ప్రగతి సాధనలో ప్రతిఒక్కరికి భాగస్వామ్యం కలిగించాలన్నదే మా ఉద్దేశ్యం. మీరంతా సిద్ధంగా ఉండండి..! మహాసభ గౌరవాన్ని పెంచడమే కాక, మహాసభ శ్రేయోభిలాషులకు కూడా తగిన గౌరవాన్ని అందించాలన్నదే మా ధ్యేయం.

ఆంధ్రమహాసభ అధ్యక్షుడి నేతృత్వంలో ఈ క్రింది సబ్‌కమిటీలను ఏర్పాటు చేయనున్నాం. ఈ కమిటీలన్నింటికీ అధ్యక్షుడే బాధ్యతవహిస్తారనీ సవినయంగా మనవి చేస్తున్నాం.



**01. డెవలప్‌మెంట్ కమిటీ**

**02. ఫండ్‌రైజింగ్ కమిటీ**

**03. రాజ్యాంగ సవరణ కమిటీ**

**04. ఎలక్షన్ రిఫార్మ్స్ కమిటీ**

**05. తెలుగు సంఘాల సమన్వయ కమిటీ**

**06. మహాసభ లీజ్ అండ్ ప్రాపర్టీ కమిటీ**

ఇలా కొన్ని కమిటీలను ఏర్పాటు చేసి ఆయారంగాల్లో నిపుణులైన వారి సేవల్ని క్రియాశీలకంగా వినియోగించుకోవాలనీ, మహాసభ సంక్షేమం కోసం మనమంతా సమభావనతో, సహప్రయాణం చేయాలనే మా ఆకాంక్షకు సహాయ సహకారాలు అందిస్తారనీ ఆశిస్తున్నాం.

**ధన్యవాదములతో...**

# సభ్యులకు మనవి

- మీ చిరునామాగానీ, ఫోన్ నంబర్‌గానీ మారితే వెంటనే మాకు రాసి పంపండి.
- దర్పణంలో ప్రచురణార్థం కవితలు, జోక్స్, వింతలు విశేషాలు, చిన్న చిన్న కథలు, వ్యాసాలు రాసి పంపండి. ప్రచురణకు అర్హమైన వాటిని అవసరం వస్తే చిన్నచిన్న మార్పులు చేసి ప్రచురిస్తాం.
- సభ్యులు ఏదైనా సామాజిక, సాంస్కృతిక, సాహితీ, క్రీడా, విద్యా లాంటి రంగాల్లో ఏదైన అవార్డులు, రివార్డులు పొందినట్లయతే మాకు తెలపండి. వీలైతే అందుకు సంబంధించిన ఫోటో కూడా పంపండి. ప్రచురిస్తాం.
- రచనలు తమ స్వంతమనీ హామీ పత్రం జతచేయండి.
- ప్రచురణ విషయంలో సంపాదక వర్గానిదే తుది నిర్ణయం. వాదోపవాదాలకు తావులేదు.
- పెళ్ళి రోజులు, పుట్టిన రోజుల గురించి ముందుగా తెలపండి..ఉచితంగా ప్రచురిస్తాం.
- సభ్యులకు చెందిన సంతాప వార్తలు కూడా ప్రచురిస్తాం.

***ఈ దర్పణం ఆంధ్రమహాసభ సభ్యుల మనోదర్పణానికి దర్పణం కావాలన్నదే మా ఆశయం.***

# రాలిపోయిన అక్షరం



**ఒక పాత్రికేయ శిఖరం కూలిపోయింది. ఒక అక్షర అణ్వాస్త్రం నేలకొరిగింది. అక్షరాల్ని ఆయుధాలుగా మార్చే విద్యను ప్రపంచానికి తెలియచెప్పిన ప్రతిభాసంపన్నుడు కనుమరుగయ్యాడు..**

**కుష్వంత్ సింగ్ ఇక లేరు..**

1915లో ఒక సాంప్రదాయ సిక్కు కుటుంబంలో జన్మించిన కుష్వంత్‌సింగ్ కోట్లాది పాఠకులను వదిలి 21 మార్చి 2014 నాడు అస్తమించాడు.

నిర్భీతితో కూడిన పాత్రికేయత కుష్వంత్ సింగ్ సహజ లక్షణం. అతని రాతలు కొందరిని గాయాల పాలు చేస్తే మరికొందరికి గిలిగింతలు పెట్టేవి. ఎవరో మెచ్చుకోవాలనో, ఎవరో నొచ్చుకుంటారనో ఆయన రాసేవారు కాదు. తనది ఒక ప్రత్యేకమైన పంథా.. విశిష్టమైన శైలి. ఆయన జీవనవిధానం కూడా ఎంతో వివాదస్పదం.. ఎంతో చర్చనీయాంశంగా పేరుపొందింది.

మందు, మగువల పొందు గురించి కూడా నిస్సంకోచంగా రాసేవాడు. నిర్మొహమాటానికి ఆయన పెట్టిందిపేరు. ఆయనకు ఎన్నో విషయాలపై చాలా గొప్ప పట్టుంది. ఆయన రాతలన్నీ మంచిని కాకుండా చెడుని ఎత్తిచూపినట్టుగా ఉంటాయి. అయితే ఆయన సంఘసంస్కర్తలా ఉబుసుపోని ప్రవచనాలు చేసేవాడు కాదు.

ఉన్నత కుటుంబానికి చెందిన కుష్వంత్ సింగ్ తన జీవితమంతా ఎంతో హుందాగా గడిపాడు. తనకు నచ్చిన విధంగా జీవించాడు. విదేశాల్లో కూడా చదివిన కుష్వంత్‌సింగ్ ఫారిన్ సర్వీసుల్లో ఉద్యోగం చేసినా అది నచ్చక రచనా వ్యాసంగంలో స్థిరపడ్డాడు. అప్పట్లో ఇల్లస్ట్రేటెడ్‌వీక్లీ అని ఒక గొప్ప పత్రిక ఉండేది. 1969లో కుష్వంత్‌సింగ్ ఆ పత్రికలో ఎడిటర్‌గా చేరకముందు ఆ పత్రికను గొప్పవాళ్ళ పత్రికగా చెప్పుకునేవారు. సామాన్యులకు దూరంగా ఉండేది. అయితే కుష్వంత్ దానిలో చేరగానే ఆ పత్రిక రూపురేఖలు అమాంతం మారిపోయాయి.


జనసామాన్యంలోకి ఆ పత్రికను తీసుకుపోవడమే కాకుండా అప్పట్లోనే ఆ పత్రిక సర్క్యులేషన్ అయిదు లక్షలు చేరేట్లుగా తీర్చిదిద్దాడు. ఆ పత్రికలో ప్రచురితమైన వ్యాసాల పై జాతీయ స్థాయిలో చర్చలు జరిగేవి. తనను విపరీతంగా విమర్శించిన ఉత్తరాలను కూడా కుష్వంత్ అందులో ప్రచురించేవాడు.

ఆయన తన జీవితంలో అనేక వివాదస్పద నిర్ణయాలు తీసుకున్నాడు. ముఖ్యంగా సెన్సేషన్ చేసే అంశాలంటే కుష్వంత్‌కు ఎంతో ఇష్టం. తన మేనకోడలైన సిమి గెరేవాల్ సిద్ధార్థ అనే సినిమాలో దిగంబరంగా నటించినప్పుడు వావివరసలు కూడా పట్టించుకోకుండా ఆమె నగ్న చిత్రాన్ని ముఖచిత్రంగా వేశాడు. దాంతో ఆ పత్రిక విడుదలైన మొదటిరోజే కాపీలన్నీ అమ్ముడుపోయి సంచలనం సృష్టించింది. తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధిగా చేసే కుష్వంత్ మిగతా విషయాల పట్ల అంతగా ఆసక్తి చూపేవాడు కాదు. అందువల్లే ఎన్నో అనుబంధాలకు దూరమయ్యాడు.

ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీని మేధావులంతా విమర్శిస్తే కుష్వంత్‌సింగ్ సమర్ధించాడు. అందుకు ఫలితంగా జనతా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇబ్బందుల పాలయ్యాడు. తను ఎంతో ప్రేమించిన పత్రిక యాజమాన్యం ఆయనను ఉద్యోగం నుండి ఊడపీకింది.

వైరుధ్యాల పుట్ట అయిన కుష్వంత్‌సింగ్ తనమీద తానే ఎన్నో జోకులు వేసుకునేవాడు. సర్దార్జీల మీద ఆయన వేలాది జోకులు సేకరించాడు. వివిధ ప్రక్రియల్లో ఎన్నో రచనలు చేశాడు. కాలమిస్ట్‌గా, ఎడిటర్‌గా ఎన్నో పత్రికల్లో పనిచేశాడు. తనకు తాను ఎగ్నోస్టిక్‌గా చెప్పుకుంటూనే సిక్కు సాంప్రదాయాల్ని పూర్తిగా పాటించేవాడు. ఢిల్లీ చరిత్రను గ్రంథస్తం చేశాడు. ట్రెయిన్ టు పాకిస్థాన్ అనే ఆయన నవల ఆయనకు ఘనకీర్తిని తెచ్చిపెట్టింది. ఎన్నో ట్రావెలాగ్‌లు రాశాడు. అవి ఎంతో ఆసక్తికరంగా ఉండి పాఠకుల్ని అబ్బురపరిచేవి.

తనకు నచ్చిన వారిని అకారణంగా ఆకాశానికి ఎత్తేసేవాడు.. తనకి గిట్టని వారిని అకారణంగానే తిట్టిపోసేవాడు. అయన జీవితంలో వైరుధ్యాలు ఎన్ని ఉన్నా, ఆయన రచనలు మాత్రం పాఠకులకు తెగనచ్చేవి. నిర్మొహమాటమైన పాత్రికేయతకు, విశిష్టమైన రచనలకు కుష్వంత్‌సింగ్ పెట్టింది పేరుగా మారి కోట్లాది పాఠకుల అభిమానాన్ని సంపాదించుకొని సుదూర తీరాలకు తరలివెళ్లాడు. ఆంధ్రమహాసభ తరపున ఆయనకు అశ్రునివాళి...!!


Advt.
నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు
Wishing you a bountiful year!
Happy Ugadi
భైరం రాంమోహన్
కో-అప్ట్ సభ్యులు, ఆంధ్రమహాసభ


Advt.
నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు
ప్రకృతిని పులకరింప చేసేదే చైత్రం
మనలును పులకరించేదే మన స్నేహం
షడ్రుచుల కలబోత మన బంధం
అనుభూతులతో నిత్యనూతనం
ఉగాది శుభాకాంక్షలు
కంటె అశోక్
చైర్మన్, తెలంగాణ విద్యావంతుల వేదిక

కథ

# బొంత

– సాహిత్యప్రకాశ్
09703287555

## సెంటిమెంటల్ ఎటాచ్‌మెంట్..!
## మనోద్వేగపూరితమైనబంధం..!!
## విడదీయరాని దగ్గరి సంబంధం..!

తల్లిదండ్రులకి బిడ్డలకి, చంటిపిల్లాడికి పెంపుడు కుక్కపిల్లమీద, బుజ్జి చిన్నారికి పెరటి జామచెట్టుమీద, స్నేహితుడు ఇచ్చిన పెన్‌మీద, ప్రియురాలిచ్చిన బర్డ్‌డే గిఫ్ట్ మీద...

ఇలా రకరకాలుగా వ్యక్తుల మీద, వస్తువుల మీద ఎందరెందరికో మానసికోద్వేగమైన విడదీయరాని బంధం ఏర్పడుతుంది. ఇలాంటి అనుబంధాల్లేని మనిషంటూ ఈ ప్రపంచంలో ఉండడు అంటే అతిశయోక్తి కాదు.

ప్రకాశానికి అంతే..!


అతనికి తండ్రి ప్రేమపూర్వకంగా ఇచ్చిన 'బొంత' అంటే ప్రాణం. బొంత మీద అంత అనుబంధం ఏంటని ఆశ్చర్యపోతున్నారా..? అదంతే..! మీకు వింతైనా... ఇంకా చెప్పాలంటే ఆకాశమంత...!

ఆ బొంతంత ప్రత్యేకతేంటి..? అదేమన్నా జరీ చీరలతో, పట్టుదారాలతో కుట్టిందా..? అని అనుకుంటున్నారా..? కానే కాదు. కానీ ప్రకాశానికి అదెంతో విలువైనది.... ప్రాణప్రదమైంది.

ప్రకాశం ది కర్నూల్ జిల్లా డోన్ తాలూకాలోని కొత్తకోట గ్రామం.

అతని తల్లిదండ్రులు భాగ్యమ్మ, చంద్రయ్య. వాళ్ళది రైతు కుటుంబం. ఇంట్లో ప్రకాశం చిన్న కొడుకు. మూడోవాడు.

చంద్రయ్యది కష్టపడే మనస్తత్వం. పంటకేమాత్రం పనికిరాని సవుడుభూముల్ని, రేయింబవళ్ళు కష్టపడి దున్ని, దుక్కి సారవంతంగా, ఫలవంతంగా తయారు చేసుకున్నాడు. ప్రత్తి, వేరుశనగ, పొద్దు తిరుగుడు తదితర పంటల్ని పండిస్తున్నాడు. చంద్రయ్యంటే ముగ్గురు కొడుకులకు, భార్యకు ఎనలేని అభిమానం.



చంద్రయ్యకి పాతిక ఎకరాల పొలం ఉంటుంది. పెద్దోడికి, నడిపోడికి చదువబ్బితే, చిన్నోడైన ప్రకాశంకి మాత్రం అంతగా అబ్బలేదు. అందుకే చిన్నప్పట్నుండి తండ్రికి పొలం పనుల్లో చేదోడు వాదోడుగా ఉంటున్నాడు. చిన్నకొడుకు కావడం, దానికి తోడు పొలం పనుల్లో సాయపడడం వల్ల చంద్రయ్యకి ప్రకాశం అంటే ప్రత్యేకమైన ప్రేమ, అభిమానం.

ప్రకాశానికి పద్దెనిమిదేళ్ళు ఉన్నప్పుడు భాగ్యమ్మ పాము కరిచి చనిపోయింది. చంద్రయ్య భార్యవియోగం నుండి బయటపడడానికి చాలా కాలం పట్టింది. పెద్దకొడుకు రాజేశం, రెండో కొడుకు మల్లేశం బాగా చదివి, ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించుకున్నారు. వాళ్ళిద్దరికీ పట్నం పిల్లల్నే కోడళ్ళుగా తెచ్చుకున్నాడు చంద్రయ్య. కానీ పెళ్ళయిన నెలలోపే పెళ్ళాలతో కలిసి పట్నం వెళ్ళిపోయారు కొడుకులిద్దరూ... వాళ్ళు ఏదో ఒకనాడు పల్లెదాటిపోతారనీ చంద్రయ్యకి ముందే తెలుసు. అందుకే వాళ్ళ విషయంలో మానసికంగా సిద్ధపడి ఉండడంతో వాళ్ళు వెళ్ళిపోయినా అతను పెద్దగా బాధపడలేదు. పైగా కొడుకులు ప్రయోజకులయ్యారనీ సంతోషించాడు కూడా... చంద్రయ్యతో చిన్నకొడుకు ప్రకాశం మాత్రమే మిగిలాడు. ఒకరోజు...

ఇల్లు సర్దుతుంటే చంద్రయ్యకి ట్రంకుపెట్టెలో భార్య తాలూకు కొన్ని చీరెలు కనిపించాయి. వాటిని మురిపెంగా చూస్తూ, భాగ్యమ్మని తలుచుకొని కన్నీళ్ళు పెట్టుకున్నాడు చంద్రయ్య. అది గమనించిన ప్రకాశం ఆ చీరల్ని ఎవరికైనా దానం చేస్తానన్నాడు.

'వద్దురా ప్రకాశం..! ఆ చీరలంటే మీ అమ్మకు ఎంతో ఇష్టంరా... పెళ్ళయిన తొలినాళ్ళలో నేను పనిమీద హైదరాబాద్ వెళ్ళినప్పుడు మీ అమ్మకోసం ముచ్చటపడి తెచ్చినవిరా అవి. నేను కోరితే ఏ పండక్కో, పబ్బానికో ఓ గంటసేపు కట్టుకొని, మళ్ళీ నలగకుండా మడతలు చేసి పెట్టెలో భద్రంగా దాచి పెట్టేది. అందుకే ఆ చీరలంటే మీ అమ్మలాగే నాక్కూడా అపురూపమేరా... అదెలాగూ నన్నొదిలి వెళ్ళిపోయింది. కనీసం దాని జ్ఞాపకాలుగా మిగిలిన ఈ చీరల్నైనా ఉంచరా.. వాటిల్లోనైనా అప్పుడప్పుడూ మీ అమ్మను చూసుకుంటాను...' అన్నాడు చంద్రయ్య.

'అందుకే వద్దనేది నాన్నా... వాటిని చూస్తే మీకు అమ్మ గుర్తుకొస్తుంది. గుర్తుకొస్తే మీరు తట్టుకోలేరు. ఏడుస్తూ కూర్చుంటారు. అది నేను చూళ్ళేను. దానం చేస్తాను..' అంటూ చీరెల్ని చేతుల్లోకి తీసుకొని బయటకి వెళ్ళబోయాడు ప్రకాశం.

'వద్దురా ప్రకాశం..! నీకు దణ్ణం పెడతాను. వాటిని మాత్రం నాకు దూరం చెయ్యొద్దు...' అని చేతులు జోడించాడు ప్రకాశం.

ప్రకాశం మనస్సు చివుక్కుమంది. కళ్ళలో నీళ్ళు తిరుగుతుండగా, చీరల్ని తండ్రి చేతుల్లో పెట్టి బాధగా వెళ్ళిపోయాడు. వాటిని తీసుకొని గుండెలకి హత్తుకున్నాడు చంద్రయ్య.

+++

'ఏం చేస్తున్నావ్ నాన్నా..? పొద్దున్నుంచీ గది దాటి బయటకే రాలేదు..' అంటూ తండ్రి గదిలోకి అడుగుపెట్టాడు ప్రకాశం. అక్కడ కనిపించిన దృశ్యం చూసి అతను నివ్వెరపోయాడు. అంతకి మించి చలించిపోయాడు. ఆ చీరలన్ని కలిపి ఎంతో ఓపిగ్గా బొంత కుడుతున్నాడు చంద్రయ్య.

'ఏంటి నాన్నా..? ఇదీ..!' అడిగాడు ప్రకాశం.

'మీ అమ్మ జ్ఞాపకాల్ని భద్రం చేసుకుంటున్నాన్రా..'

'భద్రం చేసుకోవడమంటే బొంతగా కుట్టడమేనా..?'

'అవున్రా.. ఈ బొంతని మంచం మీద పరుచుకొని పడుకుంటే మీ అమ్మ నా చెంత ఉన్నంత నిశ్చింత కలుగుతుంది. లేదంటే... నేను లేనప్పుడు మళ్ళీ నువ్వెవరికైనా దానం చేస్తే..?!' అని కుట్టడం పూర్తయిన బొంతని అపురూపంగా చూసుకుంటున్నాడు చంద్రయ్య.

ప్రకాశం కదిలిపోయాడు. కన్నీళ్ళు పెట్టుకున్నాడు.

'మీరు హాయిగా, ఆనందంగా ఉండడమే నాక్కావాలి నాన్నా..! మీ సంతోషమే నా సంతోషం...ఆ బొంత మీ చెంతనుంటే అమ్మ మీతో ఉన్నట్టు మీరనుకుంటే నాక్కూడా అమ్మని చూస్తున్నంత ఆనందం కలుగుతోంది. ఈ రోజు నుంచి ఆ బొంత మీకే కాదు నాన్నా.. నాక్కూడా అపురూపమే...' అన్నాడు ప్రకాశం.




+++

కాలం ఎవరికోసమూ ఆగదు. చూస్తుండగానే అయిదేళ్ళు దాటిపోయాయి.

చంద్రయ్య ముగ్గురు కొడుకులకి ఆస్తి పంపకాలు చేశాడు. పెళ్ళీడు కొచ్చిన ప్రకాశంకి ఫ్యామిలి నుండి పిల్లని తీసుకొచ్చి పెళ్లి చేశాడు చంద్రయ్య. కానీ అతని సంతోషానికంటే భార్యలేదన్న భావనే ఎక్కువగా బాధించింది.

ప్రకాశం భార్య లక్ష్మి తనని తండ్రిలా చూసుకోవటం చంద్రయ్యకి ఎంతో తృప్తినిచ్చింది. రోజులు గడుస్తున్న కొద్దీ చంద్రయ్య ఆరోగ్యం క్షీణిస్తూ వచ్చింది. పొలం పని చేయడానికి శరీరం సహకరించకపోవడంతో ఇంటి పట్టునే ఉంటున్నాడు. ప్రకాశం దంపతులకి కూడా ఇద్దరు కొడుకులు కలిగారు. మనవళ్ళని చూసి ఎంతో మురిసిపోయాడు చంద్రయ్య. ప్రకాశం కూడా తండ్రి అడుగుజాడల్లో నడిచి, కష్టపడి పంటలు పండించి, మంచి దిగుబడులు సాధించాడు. ఊర్లోనే కాక ఆ పంచాయితీలోనే మంచి రైతుగా పేరు తెచ్చుకున్నాడు. ఆర్థికంగా బాగా ఎదిగాడు. కొడుకు ఎదుగుదల చూసి చంద్రయ్య పొంగిపోయాడు.

+++

పంటలకి ఎరువులు తీసుకొచ్చేందుకు పట్నం బయల్దేరుతున్నాడు ప్రకాశం.

'వెళ్లొస్తాను నాన్నా...' అన్నాడు ప్రకాశం.

'సరే ప్రకాశం... జాగ్రత్త.. 'మంచం మీది నుంచే నీరసంగా బదులిచ్చాడు చంద్రయ్య.

'ఏమిటి నాన్నా..? అదోలా వున్నావు. ఒంట్లో బాగాలేదా..? పద నాన్నా... డాక్టర్ దగ్గరకు వెళ్దాం...' ఆదుర్దాగా అన్నాడు ప్రకాశం.

'వద్దులేరా.. అంత అవసరం లేదు..' అన్నాడు చంద్రయ్య.

'సాయంత్రం వచ్చేటప్పుడు మందులు, మీకిష్టమైన యాపిల్ పళ్లు తీసుకొస్తాను నాన్నా..' అని తండ్రికి చెప్పి బయలుదేరాడు ప్రకాశం.

ఒక్కమాట...'

తండ్రిమాటతో అతడికి దగ్గరగా వచ్చి నిలబడ్డాడు

ప్రకాశం.'ఇది మీ అమ్మ జ్ఞాపకం.. నాకూ ప్రాణంరా ప్రకాశం. దీన్ని భద్రంగా దాచుకుంటావు కదా..?'

బొంతను ముందుకు అందిస్తూ అంటుంటే చంద్రయ్యకు పొలమారింది. పెద్ద దగ్గుతెర అడ్డురావడంతో ఊపిరి ఆడక కదిలిపోయాడు. ప్రకాశం ఎడమ చేత్తో బొంత పట్టుకొని, కుడిచేత్తో తండ్రి చేతిని పట్టుకున్నాడు గట్టిగా..

చంద్రయ్య కళ్ళలో ఏదో మెరుపు మెరిసి క్షణంలో మాయమయ్యింది.

కొడుకు చేతినలా పట్టుకొనే మంచం మీద ఓ పక్కకి వాలిపోయాడు చంద్రయ్య...

+++

ప్రకాశం సంపాదన పెరిగింది. కొడుకులిద్దరూ ఎదిగారు. వాళ్ళనెంత అపురూపంగా చూసుకుంటు వస్తున్నాడో, బొంతని అంతే అపురూపంగా కాపాడుకుంటూ వస్తున్నాడు. ఓ గదిలో బీరువాలో భద్రంగా దాచుకున్నాడు. ఆ బొంత కోసం ప్రత్యేకంగా ఓ గది, ఓ ఇనప్పెట్టె, దాని భద్రత కోసం ఓ పెద్ద తాళం..!

వయసు పెరిగే కొద్ది తండ్రిలో మితిమీరిన చాదస్తం పెరిగిపోతోందనుకున్నారు కొడుకులు. ఆ గదివైపు చూడడమే మానుకున్నారు. కానీ ప్రకాశం మాత్రం ఆ గదిని ఓ ధ్యానకేంద్రంలా భావించి, అందులోనే గంటలు గంటలు గడిపేవాడు. అది కొడుకులిన మరింత చిరాక్కు గురిచేసేది.

ప్రకాశంకు బాగా కలిసొచ్చింది. లక్షలకి లక్షలు సంపాదించాడు. రెండిండ్లు కట్టాడు. పదెకరాల పొలాన్ని ఇరవై ఎకరాలు చేసుకున్నాడు. కానీ పాపం ప్రకాశానికి కొడుకులే కంట్లో నలుసైపోయారు. పెద్దోడు మద్యానికి, చిన్నోడు జూదానికి బానిసలైపోయారు. చదువుకి ఎగనామం పెట్టి జల్సాలకీ అలవాటు పడ్డారు. తండ్రి పరువు మర్యాదల్ని మంట గలుపుతున్నారు. అది ప్రకాశంని తీరని వేదనకి గురిచేస్తోంది. 'పెళ్ళి చేస్తే పిల్లలు దారికొస్తారు..' అని ఎవరో సలహా ఇవ్వడంతో మంచి సంబంధాల్ని చూసి పెళ్ళి చేశాడు. అయినా వాళ్ళలో ఏ మార్పూ రాకపోగా, వ్యసనాలు మరింత ముదిరాయి.

ఓ రోజు...

తమకి ఆస్తి పంపకాలు చేయమని కొడుకులిద్దరూ ప్రకాశంని నిలదీశారు. దారి తప్పిన కొడుకులకి ఆస్తి పంచిస్తే హారతి కర్పూరంలా హరించి వేస్తారనీ తెలిసినా, గత్యంతరం లేక యావదాస్తిని ఇద్దరికీ సమానంగా పంచిచ్చాడు.

కానీ, ఊహించని విధంగా వాళ్ళు అసహ్యించుకునే బొంతని కూడా వాటాగా పంచమన్నారు. నివ్వెరపోయాడు ప్రకాశం. ససేమిరా అన్నాడు.

ఊరి పెద్దల ముందు పంచాయితీ పెట్టారు ప్రకాశం కొడుకులు. ప్రాణం పోయినా బొంతని ఇచ్చే ప్రసక్తే లేదని స్పష్టం చేశాడు ప్రకాశం.

'బొంతనేం చేస్తావ్ పెద్దయ్యా..? వదిలేయండి..!' అన్నారు పెద్దలు ప్రకాశంతో. పట్టిన పట్టు విడలేదు ప్రకాశం.

'కావాల్సిందే..' అని పట్టుపట్టారు అతని కొడుకులు.

'పిచ్చోళ్లు కాకపోతే పాత బొంతని ఏం చేసుకుంటారు వీళ్ళూ..!' అనుకున్నారు ఊరిపెద్దలు.

'ముసలాయనైనా ఇచ్చెయ్యొచ్చు కదా.. ఎందుకంత మంకు పట్టు...' ప్రకాశం గురించి అనుకున్నారు ఊరి జనం.

కొడుకులిద్దరూ తగ్గడం లేదు. పైగా తల్లిని పీక్కుతింటున్నారు. ప్రకాశంకి ఎక్కడా లేని కోపం వచ్చింది..

'రేయ్... మీరింత డబ్బుతినే మనుషులనుకోలేదురా... ఛీ.. నా కడుపున చెడబుట్టారు కదరా.. మీక్కావాల్సిందివేగా... తీసుకోండ్రా.. తీసుకొండి...' అంటూ కోపంగా బొంతని తీసుకొచ్చి అందరి ముందూ దాన్ని ఒకటికి నాలుగు సార్లు గట్టిగా విదిలించాడు..అంతే..! అందులోంచి నోట్ల కట్టలు జలజలా రాలిపడ్డాయి. అందరూ నోరెళ్ళబెట్టి చూస్తున్నారు.

'నాకు తెలుసురా.. మీక్కావాల్సింది ఈ బొంతకాదు.. ఇందులో నేనెంతో కాలంగా దాచుకుంటూ వస్తున్న డబ్బు. మీరు పెద్దయ్యాక మమ్మల్ని ఎలాగూ ఆదరించరనీ, నన్నూ మీ అమ్మని ఏదో ఒకరోజు ఇంట్లోంచి మెడబట్టి గెంటేస్తారనీ తెలిసి ముందుచూపుతో ఆ డబ్బుని మా కోసం దాచిపెట్టుకున్నాంరా... కానీ.., దాని మీద కూడా మీ దేగకన్ను పడిందని గ్రహించలేకపోయాన్రా... ' అంటూ కన్నీళ్ళపర్యంతం అయ్యాడు ప్రకాశం.

పోటాపోటీగా నోట్లను ఏరుకుంటున్నారు కొడుకులిద్దరూ.. అందరూ దిగ్భ్రాంతిగా చూస్తున్నారు. కొడుకులిద్దరూ తల్లిదండ్రుల మొహాల్ని చూడడం లేదు. వాళ్ళని పట్టించుకునే స్థితిలో లేరు. నోట్లు ఏరుకోవడంలోనే నిమగ్నమయ్యారు.

'పద లక్ష్మీ... డబ్బు జబ్బు పట్టుకున్న ప్రేమల్లేని ఈ 'నా' కొడుకుల దగ్గర ఉండటం కంటే అలా వెళ్ళి అడుక్కోవడమే మేలు...!' అని పదిలంగా బొంతని భుజం మీద వేసుకుని భార్యతో ముందుకు కదిలాడు ప్రకాశం.

ఊరు ఊరంతా చేతులెత్తి మొక్కుతుంటే చెమర్చిన కళ్ళతో, బొంత తోడుగా ఒకరినొకరు పొదివి పట్టుకొని దంపతులిద్దరూ అక్కడ వుండలేక ఊరు విడిచారు.

❀❀❀

## మీకు తెలుసు కదా..!

**మ**హాసభ అంటే కేవలం మనోరంజక కార్యక్రమాలు, కాలక్షేపాలే కావనీ, తెలుగు సాహితీ సంస్కృతులు పరిరక్షణ కేంద్రమనీ, తెలుగు ఐక్యతకు ప్రతీక అని **మీకు తెలుసు కదా..!** అంతేకాదండీ..! ఇంకా ఉన్నాయి..

### మీ భక్తి ప్రవృత్తుల కోసం..



**మ**హాసభ ప్రాంగణంలోనే శ్రీ వెంకటేశ్వర దేవాలయం ఉంది. నిత్యపూజలతో కళకళలాడే ఆ స్వామివారిని దర్శించుకుంటే ఏ ఆపదలు రావనీ, ఆపదమొక్కుల వాడి ఆశీస్సులు అందరికీ అందుతాయనీ **మీకు తెలుసు కదా..!** అయితే ఇంకేం..? రండి..! సకుటుంబ సపరివారంగా మహాసభలో కొలువై ఉన్న ఏడుకొండలవాడిని దర్శించుకుని పాపపరిహారం పొందడమే కాకుండా మోక్షమార్గాన్ని సులభతరం చేసుకొండి..!

### మీ ఆరోగ్యం కోసం..



**'ఆరోగ్యమే మహాభాగ్యం'** అన్నారు పెద్దలు..మరి ఆరోగ్యం బాగుండాలంటే దేహం చురుకుగా ఉండాలి. దేహం ఆరోగ్యవంతంగా ఉంటే ఆలోచనలు నాణ్యంగా ఉంటాయి. మంచి ఆలోచనల కోసం, గొప్ప జీవితం కోసం దేహారోగ్యం ఎంతో అవసరం. దేహారోగ్యం కోసం మహాసభలో ఉచిత యోగా క్లాసెస్‌తో పాటు జింఖానాలో వ్యాయామ పరికరాలెన్నో ఉన్నాయి. ప్రతి ఉదయం మీరు జింఖానాకు వచ్చి వ్యాయామం చేసి మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఆటలు ఆడుకోవచ్చు.. ఆనందం పంచుకోవచ్చు.. ఇవన్నీ **మీకు తెలుసు కదా..!**

### మీ విజ్ఞానం కోసం..



**పుస్తకం హస్త భూషణం** అన్నారు కదండీ..! అంతేకాదు.. పుస్తకాలు లేని ఇల్లు స్మశానంతో సమానమని కూడా అన్నారు. పుస్తకం మనిషి మస్తిష్కానికి ఎరువులాంటిది. అలాంటి విజ్ఞానజ్యోతుల్ని వెలిగించి పెంచే దాదాపు 8 వేల అమూల్యమైన గ్రంథాలెన్నో ఆంధ్రమహాసభలోని శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు గ్రంథాలయంలో మీ కోసం ఎదురుచూస్తున్నాయనీ **మీకు తెలుసు కదా..!**

### మీ సంస్కృతి కోసం..



**క**ళలు మన సంస్కృతికి తాళపు చెవులు. కళలు ఒక జాతికి ధృవీకరణ పత్రాలు. నాట్యం, గానం, సంగీతం, సాహిత్యం అన్నీ కూడా మనిషిలోని చీకటి తెరల్ని తొలగించి, వెలుగు కిరణాలకు స్వాగతం పలికే దీపదారులు. మహాసభలో వివిధ నాట్య రీతుల్ని నేర్పించే తరగతులు నిర్వహిస్తున్న విషయం **మీకు తెలుసు కదా..!**

వీటితోపాటు ప్రతి నెలా విజ్ఞానపరం, వినోద, ధార్మిక కార్యక్రమాలు, ఆరోగ్యశిబిరాలు, కౌన్సిలింగ్ ప్రోగ్రాములు రెగ్యులర్‌గా జరుగుతాయి. దర్పణంలో కార్యక్రమాల వివరాలు తెలుసుకొండి.. రండి..! ఆంధ్రమహాసభ మనది.. మనందరిది..! కార్యక్రమాల్ని విజయవంతం చేద్దాం..! మన స్వాభిమానాన్ని పెంచుకొందాం..!! ఇది **మీకు తెలుసు కదా...!!**

**పరిచయం**

# తెలుగు పూల మరాఠీ సుగంధం

డా.బొల్లి లక్ష్మీనారాయణ గురించి చెప్పకుండా మహారాష్ట్రలో తెలుగు రచయితలను ప్రస్తావించలేం. 1944లో షోలాపూర్‌లో చేనేత కుటుంబంలో జన్మించిన డా.బొల్లి తన జీవిత సమస్తాన్ని సాహిత్యానికే అంకితం చేశారు. ఇప్పటి వరకు డా.బొల్లి 17 పుస్తకాలను వెలువరించారు. ఇందులో అయిదు పుస్తకాలను సాహిత్య అకాడెమీ ప్రచురించడం విశేషం. ఈ పుస్తకాల్లో ఒక్కటి మాత్రమే (యక్షకృతి) తెలుగు కాగా మిగతావన్నీ మరాఠీ పుస్తకాలే. అయితే వేయేండ్ల తెలుగు, మరాఠీభాషల అనుబంధం గురించి పరిశోధించి రాసిన పుస్తకాలే ఇందులో ఎక్కువగా ఉన్నాయి. తెలుగులోని జానపద, భక్తి సాహిత్యాలకు మరాఠీ సాహిత్యానికి ఉన్న సామ్యాలను డా.బొల్లి కొత్త కోణంలో ఆవిష్కరించారు. డా.బొల్లి మరాఠీ, తెలుగు వాగ్గేయకారులకు మధ్యనున్న సామ్యాన్ని, సమానతలను పరిశోధనాత్మకంగా విశ్లేషిస్తూ ప్రకటించిన వివరాలు అటు తెలుగు సాహిత్యకారులనే కాకుండా మరాఠీ సాహితీవేత్తలను కూడా అబ్బుర పరిచింది.

తెలుగు మరాఠీ భాషల అనుసంధాన కర్తగా డా.బొల్లి లక్ష్మీనారాయణ పేరుగాంచారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారు బొల్లికి డాక్టరేట్ ఇచ్చి గౌరవించారు. డా.బొల్లి రచించిన అయిదు పుస్తకాల్లోని అంశాలు మహారాష్ట్రలోని విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు పాఠ్యాంశాలుగా బోధిస్తున్నారంటే ఆ రచనల గొప్పదనం చెప్పకుండానే తెలుస్తోంది. కానీ డా.బొల్లి చదివింది కేవలం మెట్రిక్ వరకే..!



డా.బొల్లి లక్ష్మీనారాయణ రచించిన వాసవదత్త కావ్యనాటకానికి 14 అవార్డులు లభించాయి. మహారాష్ట్ర ప్రభుత్వం ఆయనను ఘనంగా సన్మానించి గౌరవించింది. అతడు రాసిన 'తెలుగు పూలాచా మరాఠీ సుగంధ్( తెలుగు పువ్వుల మరాఠీపరిమళం) అతడికి ఎనలేని కీర్తిప్రతిష్టల్ని తెచ్చిపెట్టింది. ఆత్మకథాత్మక నవల 'ఏక్ శాల్యానీ (ఒక శాలీయుడు) డా.బొల్లి రచనల్లో ఉత్తమమైనది. ప్రచురించిన రెండు నెలల్లోనే రెండో ప్రచురణ పొందింది. ఈ పుస్తకాన్ని గురించి శరద్ పవార్, సుశీల్ కుమార్‌శిందే లాంటి నాయకులు కూడా డా.బొల్లిని ఎంతో ప్రశంసించారు. ఈ పుస్తకానికి రాష్ట్రప్రభుత్వ అవార్డుతో పాటు, స్మితాపాటిల్ అవార్డు, మరికొన్ని అవార్డులు, రివార్డులు లభించాయి.

త్వరలోనే డా.బొల్లి, కృష్ణదేవరాయ, కవిరాయ రామజోషి అనే రెండు పుస్తకాల్ని వెలువరించేందుకు సిద్ధమవుతున్నాడు. ఆధునిక సాహిత్యంలో మహారాష్ట్రలో తెలుగు రచయితలకు డా.బొల్లి లక్ష్మీనారాయణ ఆదర్శనీయుడు.


## దర్పణం లో ప్రకటన రేట్లు


ఇది ప్రచారయుగం. వ్యాపారం పెరగాలన్నా, ఉత్పత్తుల గురించి ప్రజలకు తెలియాలన్న ప్రచారం అనివార్యం. చీపురు పుల్లల నుండి స్టీమర్లదాకా ప్రచారం వల్లనే ప్రాచుర్యం పొందుతున్నాయి. మన దర్పణం పత్రిక మహారాష్ట్రమంతా వ్యాపించి ఉన్న దాదాపు 2500 మంది సభ్యులకు ప్రతినెలా చేరడమే కాకుండా, వివిధ రాష్ట్రాల్లో ఉన్న తెలుగు సంస్థలకు, ప్రభుత్వ కార్యాలయాలకు, రచయితలకు, మేధావులకు అందరికీ చేరుతుంది. ఇందులో మీరు ప్రకటనలు ఇస్తే మీకు ఎంతో గుర్తింపు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

సభ్యులంతా తమ తమ ప్రకటనలతో పాటు తమకు తెలిసి ఉన్న వారి ప్రకటనల్ని కూడా ఇప్పించాలనీ మనవి.

| | | | |
|---|---|---|---|
| **బ్యాక్ కవర్ (ఫుల్ పేజీ కలర్)** | **రూ॥ 5000/-** | **బ్యాక్ కవర్ (ఇన్‌సైడ్ కలర్)** | **రూ॥ 4000/-** |
| **ఇన్‌సైడ్ కవర్ (ఫుల్ పేజీ కలర్)** | **రూ॥ 4000/-** | **బ్లాక్ అండ్ వైట్ (ఫుల్ పేజీ)** | **రూ॥ 2000/-** |
| **బ్లాక్ అండ్ వైట్ (హాఫ్ పేజీ)** | **రూ॥ 1000/-** | | |

- ప్రకటన సంబంధిత వివరాలు స్పష్టంగా తెలపండి
- చెక్కులు / డ్రాఫ్టులు ది ఆంధ్ర మహాసభ అండ్ జింఖానా పేరు మీద ఉండాలి.
-

**మూడు నెలలకు, ఆరునెలలకు, సంవత్సరానికై ఒకేసారి ఆర్డర్ ఇచ్చేవారికి ధరలలో రాయితీ ఇవ్వబడును.**
**వివరాలకు మహాసభ కార్యాలయంలో సంప్రదించండి.**


LIC
भारतीय जीवन बीमा निगम
LIFE INSURANCE CORPORATION OF INDIA
STAR
Personal & Caring
Health Insurance
The Health Insurance Specialist
Advt.
ఉగాది శుభాకాంక్షలు
సాదుల రమేశ్
SADULA RAMESH
Insurance consultant & Financial Adviser


ఉగాది శుభాకాంక్షలు
నూతన కార్యవర్గానికి
అభినందనలు
Happy Ugadi!
Advt.
శ్రీను
SRINU
98211 71023
CIVIL CONTRACTOR
B.D.D.Chawl 109/33
Worli, S.S.Amrutwar Marg,
Mumbai - 400 013

## సభ్యులకు సవినయ విన్నపం

ఆంధ్రమహాసభ మహారాష్ట్ర తెలుగువారందరికీ ఆరాధనాకేంద్రంగా ఉన్న విషయం అందరికీ తెలిసిందే.. అంతేగాక, తెలుగు సంస్థలన్నింటికీ మాతృసంస్థగా పేరుపొందింది కూడా.. అందుకే మహాసభలో జరిగే కార్యక్రమాల గురించి కానీ, కార్యకలాపాల గురించి కానీ సభ్యులైనవారు, సభ్యులుకానీ వారు కూడా ఎంతో ఆసక్తిగా చర్చించుకుంటారు. మహాసభ తెలుగువారి మానసపుత్రిక కావున ప్రతివారికి ఈ మహాసభ పట్ల ఎంతో గౌరవాభిమానాలు ఉన్నాయి.

అయితే మహాసభ గురించి ఎవరు, ఎక్కడ మాట్లాడినా, చర్చించినా మహాసభ గౌరవప్రతిష్టలకు భంగం వాటిల్లకుండా జాగ్రత్త పడాల్సిన కర్తవ్యం అందరిపైన ఉంది.

**మా మనవి ఏమనగా...**

మహాసభ గురించి ఎవరైన సలహాలు, సూచనలు ఇవ్వాలనుకున్నా, మహాసభ గురించి అభిప్రాయాలు వెల్లడించాలనుకున్నా దయచేసి ప్రధాన కార్యదర్శిపేరు మీద నేరుగా మహాసభ కార్యాలయానికే రాతపూర్వకంగా ఇవ్వాలనీ, వీధుల్లో, చౌరస్తాల్లో మహాసభ గురించి అనవసరమైన అధిక ప్రసంగం చేయడం భావ్యం కాదని విన్నవించుకుంటున్నాం.

అంతేగాకండా, సోషల్‌మీడియాల్లో అంటే వాట్సప్‌లో కానీ, మెయిల్స్‌లో కానీ, ఫేస్‌బుక్‌లాంటివాటిలో కానీ మహాసభ గురించి విమర్శనాత్మకమైన చర్చలు చేయొద్దనీ, దీనివల్ల మనందరికి ప్రియమైన మహాసభను కించపరిచినట్లవుతుందని తెలియచేస్తున్నాం. మీరు రాతపూర్వకంగా ఇచ్చిన వాటిపై మేం కమిటీ మీటింగ్‌లో చర్చించి అవసరమనిపిస్తే మేం తీసుకోబోయే చర్యల గురించి రాతపూర్వకంగానే తెలియచేస్తాం. ఇది అందరికీ గౌరవంగా ఉంటుందని మరొక్కసారి మనవి చేస్తున్నాం.

మహాసభలో ఎన్నో సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉంది. అందుకోసం అధికారికంగా మేం ప్రయత్నిస్తాం. మీ సలహాలు, అభిప్రాయాలు మాకు ఎంతో అమూల్యం. వాటిని బహిరంగంగా చర్చించి సొంతకీర్తికోసమో, చవక ప్రచారం కోసమో వినియోగించకుండా నేరుగా మహాసభనే సంప్రదించాలనీ కోరుతూ..

మీ మనవిని మన్నించి సభ ప్రతిష్టను పెంచేందుకు సహకరిస్తారనీ ఆశిస్తున్నాం.

**సంకు సుధాకర్,**
అధ్యక్షులు

## శ్రీ వెంకటేశ్వర పూజా మందిర ట్రస్ట్
## నవగ్రహ ప్రతిష్ఠాపన

ఆంధ్రమహాసభలో నెలకొన్న వాస్తుదోషములను గుర్తించి, వాటి నివారణకై, మహాసభ సభ్యుల్లో అవగాహన పెంచి, మహాసభను ప్రగతి పథంలో పరుగెత్తించేందుకు వేదపండితుల సూచనల మేరకు నవగ్రహాలను ప్రతిష్ఠించాలనీ సంకల్పించాం. మీరంతా ఈ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలనీ, భగవత్‌కృపకు పాత్రులు కావాలనీ కోరుతున్నాం.

కార్యక్రమ వివరాలు

**04.04.2014 – మూడు మండపారాధనలు (కలశాలతో) గణేశ, వాస్తు హోమములు, దంపతులచే సంకల్పములు, పంచ ఆవాసములు, నవగ్రహ హోమములు ప్రారంభం.**

**05.04.2014 ఉ॥ 9.00 గం॥ నుండి నవగ్రహ హోమములు**

**06.04.2014 ఉ॥ 8 గం॥ నుండి పూర్ణాహుతి, వసోధార, నవగ్రహ ప్రతిష్ఠాపన, అన్నసమారాధన**

**భక్తులందరికీ ఇదే మా ఆహ్వానం, వివరాలకు సంప్రదించగలరు.**

**కె.ఎస్.కృష్ణమూర్తి**
చైర్మెన్

**కె.ఎస్.ఆర్ మూర్తి**
కార్యదర్శి

ఓం శ్రీ సాయినాథాయ నమః

AIRCONDITIONED

# SAI CLASSES

PROFESSIONAL TEACHERS

## VIII, IX, X (SSC)

## XI & XII SCIENCE / COMMERCE

JEE - Main (Engineering Entrance) / MH-CET (Medical Entrance)

## తెలుగు బాంధవ్యులందరికి ఉగాధి శుభాకాంక్షలు

**Our outstanding results since 1999**

| Maths Toppers | |
|---|---|
| Vasala Srinivas | - 99% |
| Vuradi Narendar | - 95% |
| Samala Ravikumar | - 91% |

| Physics Toppers | |
|---|---|
| Vuradi Narendar | - 96% |
| Samala Ravikumar | - 94% |
| Vasala Srinivas | - 91% |

| Chemistry Toppers | |
|---|---|
| Vuradi Narendar | - 93% |
| Bhandari Naresh | - 92% |
| Samala Ravikumar | - 89% |

| Biology Toppers | |
|---|---|
| Vuradi Narendar | - 92% |
| Kota Mamata | - 91% |
| Vasala Srinivas | - 90% |

| Book-Keeping & Accountancy | | | |
|---|---|---|---|
| Samala Vijayalaxmi | - 98% | Dasari Ravi | - 95% |
| Anumalla Vinod | - 94% | E. Prakash | - 94% |
| Kundarapu Swati | - 94% | Vemula Ganesh | - 94% |
| Dasari Vishnu | - 93% | Gajam Triveni | - 91% |

## Admissions Started for

# XII (Sci) + JEE - Main (Engineering) / MH-CET (Medical)

# X (SSC) English Medium

# XII (Commerce)



Mrs. GVL Gangarajam
(B.Com., B.Ed.)
Principal

OFFICE : B.D.D. Chawl No. 108/1 & 109/2,
Worli, Mumbai - 400 018.
Mob. : 9821232010 / 9322406757

Advt.

"**Darpanam**" The official inhouse monthly news letter of "The Bombay Andhra Mahasabha & Gymkhana"
*(For Members only)*


## ప్రపంచ మానవాళికందరికీ
## జయ నామ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు

### అసలు సిసలైన ఉగాది పచ్చడి

పిడికెడు స్నేహం
చారెడు సంతోషం
తగినంత సహనం
గరిటెడు నిజాయితీ
కొద్దిగా హాస్యం
చిటికెడు కోపం

**తయారు చేసే విధానం:**

జీవితమనే పాత్రలో పైన పేర్కొన్న పదార్థాలన్నింటినీ చేర్చి ప్రేమ అనే గరిటెలో బాగా కలపండి. అడిగిన వారికీ, అడగని వారికీ కూడా సహృదయతతో ధారాళంగా పంచండి.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**

అవసరమైనప్పుడు స్నేహాన్ని కాస్తంత ఎక్కువ మోతాదులో తీసుకొండి. హాస్యాన్ని మాటలతో జాగ్రత్తగా కొలవండి. సంతోషాన్ని స్వార్థమనే కప్పులో మాత్రం కొలవకండి. తయారు చేసుకున్న ఉగాది పచ్చడికి ఆనందమనే ఫలాన్ని చేర్చి అలంకరించండి..!



**అశోక్ రాజ్‌గిరి, సీఏ.**



Advt.

**RAJAGIRI FOUNDATION**
510, Sujatha Chambers
Off. N. N. Street,
Abhay Chand Gandhi Marg,
Mumbai - 400 009

**RAJAGIRI CORPORATE ADVISORY SERVICES**
510, Sujatha Chambers
Off. N. N. Street, Abhay Chand Gandhi Marg,
Mumbai - 400 009